
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఏలూరు

జిల్లా వార్తలు

5

శనివారం 1 నవంబరు 2025



ఎన్నాళ్లీ నిషేధం!

22ఏ నిషేధిత భూముల్లో చేర్చిన వైసీపీ ప్రభుత్వం

వైసీపీ ప్రభుత్వం సర్వే నెంబర్లు చూడకుండా 22ఏ నిషేధిత భూముల్లో చేర్చడం వల్ల కొంత కాలంగా ఇళ్లు కట్టుకోలేక, స్థలాలు అమ్ముకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు నగరంలోని విజయ గార్డెన్స్ నివాసితులు. ఎండోమెంట్ స్థలాన్ని, వీరి స్థలాలను కలిపేసి నిషేధాజ్ఞలు అమలు చేసింది అప్పటి ప్రభుత్వం. దీంతో 40 ప్లాట్ల యజమానులు అగచాట్లు పడుతున్నారు. ఉన్నతాధికారులు, ఎండోమెంట్, రెవెన్యూ, పురపాలక శాఖలకు వీరి గోడు పట్టించుకునే తీరిక లేకపోవడంతో వీరి వ్యథ తీర్చేవారు కరువయ్యారు.



విజయగార్డెన్‌లో స్థలాలు చూపిస్తున్న బాధిత స్థల యజమానులు

- ఏళ్ల తరబడి స్థలాలు అమ్ముకోలేకపోతున్నాం..
- ఏలూరులో విజయ గార్డెన్స్ నివాసితుల ఆవేదన
- మా గోడు పట్టించుకోడంటూ కలెక్టర్‌కు విజ్ఞప్తి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

ఏలూరు నగరంలో మినీ బైపాస్‌కు, రైలు మార్గానికి మధ్య పోస్టల్ కాలనీను ఆనుకుని ఉన్న విజయగార్డెన్స్ నివాసితులు మౌలిక సదుపాయాలు ఉన్న తమ స్థలాలను, ప్లాట్లను అమ్ముకోలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. 1963లో ఈ కాలనీ ఏర్పడింది. అప్పట్లో శెట్టి నరసమ్మ అనే జమీందారుకు 141 సర్వే నెంబరుకు చెందిన ఏడెకరాల స్థలం అటు ఇటూ చేతులమారి చివరకు తూతా వేణుగోపాలరావుకు చేరింది. ఈయన ఆ స్థలంలో సగభాగం బ్రహ్మ విద్యాగురుకులం (ఆశ్రమం)కు అమ్మగా, మరో సగభాగం 3.63 ఎకరాలను గజాల చొప్పున 40 ప్లాట్లదార్లకు విభజించి అమ్మారు. 1970 నుంచి ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. 2016లో ఇక్కడ ఉన్న ఆశ్రమం తాలూకా ట్రస్టీల్లో వివాదాల నేపథ్యంలో ఈ స్థలం ఎండోమెంట్ పరిధిలోకి చేరింది. తదనంతరం వైసీపీ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల అదే సర్వే నెంబర్ (పురా)గా ఉండడంతో ఈ స్థలాలకు నిషేధాజ్ఞలు అమల్లోకి వచ్చాయి. దీంతో ఏడేళ్ల నుంచి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో స్థలాలు అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

మా గోడు ఎవ్వరు పట్టించుకోవట్లేదు

40 ప్లాట్ల యజమానులకు ఇందులో 15కు పైబడి స్థలాలు ఖాళీగా ఉన్నాయి. వీటిని అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ శాఖను సంప్రదించారు. మీవి 22ఏలో చేరాయని చెప్పడంతో లబోదిబోమంటూ ఎండోమెంట్ శాఖను ఆశ్రయించారు. మరోవైపు ఆర్టీఐ ద్వారా ఆరా తీయగా 140,141 సర్వే నెంబర్లు చేరి ఉండడంతో ఏమీ చేయాలో తెలియక ఉన్నతాధికారులను సంప్రదించారు. రెవెన్యూ ఉన్నతాధికారులతో ఈ స్థలాలకు సంబంధించి సబ్ డివిజన్ నెంబర్ మార్పించారు. అయితే కీలకమైన ఎండోమెంట్ శాఖాధికారులు నిషేధిత భూముల జాబితా నుంచి తప్పించేందుకు జిల్లా ఎండోమెంట్ అధికారి రాసిన ప్రతిపాదనకు ఇప్పటికీ ఎండోమెంట్ కమిషనరేట్ నుంచి స్పందన లేకపోవడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు.

ఖాళీ స్థలాలపై పన్నులు

ఇదిలా ఉండగా స్థలాలు అమ్ముకోలేక, కట్టుకోలేక ఇబ్బంది పడుతున్న వీరిపై ఖాళీ స్థలాల పన్ను వేయాలని కార్పొరేషన్ అధికారుల ఇటీవల ప్రయత్నించడం విమర్శలకు తావిస్తోంది. ఖాళీ స్థలాల పన్నులను మూడేళ్ల క్రితం నుంచి కలిపి కట్టాలని చెబుతున్నారు. స్థలం కొన్న విలువ కన్నా కట్టాల్సిన పన్నులే ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1973 తర్వాత కట్టిన వాటికి ఎల్‌ఆర్‌ఎస్ వర్తించదని ప్రభుత్వం జీవోలు వెల్లడిస్తున్నాయి. కలెక్టర్ కల్పించుకుని నిషేధిత భూముల జాబితా నుంచి విముక్తి కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

నిషేధాజ్ఞలు ఎత్తివేయాలి



విజయ గార్డెన్స్‌లో 1989లో 480 గజాల స్థలం రూ.వేలల్లో కొన్నాను. దీన్ని పసుపు, కుంకుమ కింద నా కుమార్తెకు రాసిఇచ్చాను. ఇప్పటి వరకు ఈ స్థలం అమ్ముకోవడానికి అవకాశం లేకుండా పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు ఈ స్థలాలపై నిషేధాజ్ఞలు ఎత్తివేయించాలి.

- చింతా సాంబశివరావు, ప్లాట్ యజమాని

కాళ్లరిగేలా తిరుగుతున్నాం



నా వయస్సు 83 ఏళ్లు. చాలా కాలం నుంచి నిషేధం ఎత్తివేయాలని కాళ్లరిగేలా అన్ని శాఖల చుట్టూ తిరిగాం. ఎండోమెంట్ శాఖ నుంచి మా సర్వే నెంబర్‌కు మోక్షం కల్పించేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలి. ఫైల్ ఎండోమెంట్ కమిషనర్ దగ్గర ఉందని ఇక్కడ అధికారులు చెబుతున్నారు. చాలా మంది ఇక్కడ వయస్సు పైబడిన వారే ఉన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మా భూములపై నిషేధం ఎత్తివేసి, రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలి. మాకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

- బల్నిడీ నరసింహారావు, విజయ గార్డెన్స్ అభివృద్ధి కమిటీ చైర్మన్

శభాష్.. పోలీస్

గత ఏడాది డెడ్‌బాడీ పార్శిల్ కేసును వారం రోజుల్లోనే ఛేదించినందుకు కేంద్ర హోం శాఖ ప్రశంసలు

పశ్చిమ ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ, ఎస్‌ఐలకు అవార్డుల ప్రకటన.. త్వరలో ప్రదానం

■ లోపలి పేజీలో..

అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లను పొందేందుకు

నేడు 'మీ డబ్బు - మీ హక్కు' కార్యక్రమం

ఏలూరు అర్బన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): బ్యాంకులు, బీమా కంపెనీల్లో క్లెయిమ్ చేయని (అన్ క్లెయిమ్డ్) లేదా మరిచిపోయిన డిపాజిట్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లు, బీమా పాలసీలు వంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత ఖాతాదారులు సరైన పత్రాలతో తిరిగి పొందడానికి వీలు కల్పించే 'మీ డబ్బు - మీ హక్కు' కార్యక్రమాన్ని శనివారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి కాన్ఫరెన్సు హాలులో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ప్రచారపు పోస్టర్లను కలెక్టర్ వెట్రిసెల్వి శుక్రవారం విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం మూడు నెలల పాటు నిర్వహిస్తుందన్నారు. శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు కలెక్టరేట్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ఎల్డీఎం నీలాద్రి, ఎస్‌బీఐ, యూబీఐ, బీవోబీ, ఏపీ గ్రామీణ బ్యాంకు, తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



ఎల్ఎన్‌డీ పేట రిజర్వాయర్ నీటి విడుదల

ఎల్ఎన్‌డీ పేట రిజర్వాయర్ నుంచి నీరు విడుదల

పోలవరం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఎల్ఎన్‌డీ పేట రిజర్వాయర్ నిండుకుండలా మారింది. శుక్రవారం అదనంగా వచ్చిన 150 క్యూసెక్కుల జలాలను స్పిల్‌వే ద్వారా దిగువకు విడుదల చేసినట్టు ఏఈ రాహుల్ భాస్కర్ తెలిపారు. రిజర్వాయర్‌లో 90.10 మీటర్ల నీటిమట్టం నమోదైందని, కుడి ప్రధాన కాలువకు 07 క్యూసెక్కులు, ఎడమ ప్రధాన కాలువకు 03 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు తెలిపారు. దిగువకు విడుదలైన జలాలు పట్టిసీమ అవుట్ ఫాల్ స్లూయిజ్ ద్వారా గోదావరిలోకి ప్రవహిస్తున్నాయి.

జాతరకు వేళాయె..



● ఏలూరు తూర్పు వీధిలోని గంగానమ్మ, మహాలక్ష్మమ్మ, పోతురాజుబాబు కొలుపులు జాతరకు వేళయ్యింది. శుక్రవారం సంప్రదాయబద్ధంగా ధ్వజ స్తంభానికి ముడుపు కట్టి, పందిరి రాట వేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

కొనసాగుతున్న పంట నష్టాల సర్వే

- వ్యవసాయ, ఉద్యాన పంటలపై సర్వే చేస్తున్న అధికారులు
- 6,099 హెక్టార్లలో దెబ్బ తిన్న వరి, మినుము, వేరుశనగ, పత్తి పంటలు

ఏలూరు సిటీ, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ జిల్లాలో భారీగా పంట నష్టాలను మిగిల్చింది. ఈదురుగాలులకు ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లింది. వరి, మినుము, వేరుశనగ, పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని 25 మండలాల్లో 6,099 హెక్టార్లలో వరి, మినుము, వేరుశనగ, పత్తి పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనా వేశారు. గ్రామాల్లో సర్వే బృందాలు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్నాయి. శుక్రవారం నాటికి 1,806 హెక్టార్లలో వరి ఇతర పంటలకు సంబంధించి సర్వే పూర్తి చేశారు. మిగిలిన 4,293 హెక్టార్లలకు సంబంధించి సర్వే చేయాల్సి ఉందని జిల్లా వ్యవసాయ శాకాధికారి షేక్ హబీబ్ బాషా తెలిపారు.

11 మండలాల్లో ఉద్యాన పంటల సర్వే పూర్తి

ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు దాదాపు 56.38 హెక్టార్లలో దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనాలో తేల్చారు. ప్రస్తుతానికి 11 మండలాల్లో నిర్వహించిన సర్వేలో అరటి, బొప్పాయి, కూరగాయల తోటలు 26.43 హెక్టార్లలో దెబ్బతిన్నాయని తేల్చారు. శనివారం నాటితో సర్వే పూర్తవుతుందని జిల్లా ఉద్యానవన శాఖ డీడీ షాజానాయక్ తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వేలో 53 మంది రైతులకు సంబంధించిన ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు తెలుస్తోందన్నారు. జిల్లాలో 12 మండలాల్లోనే ఉద్యాన పంటలు తుఫాన్ కారణంగా దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనాలో తేలిందన్నారు. క్షేత్రస్థాయి ఉద్యాన అసిస్టెట్‌లతో పాటు మండల ఉద్యానశాఖాధికారి, రెవెన్యూ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు.



ఉంగుటూరు మండలంలో పంట నష్టపోయిన రైతుతో మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ధర్మరాజు

నేడు పింఛన్ల పంపిణీ.. ఏర్పాట్లు పూర్తి

పింఛన్ రకం	లబ్ధిదారుల సంఖ్య	పింఛన్ మొత్తం (రూపాయల్లో)
అభయహస్తం	4525	23,66,500
అమరావతి లాండ్‌లెస్‌పూర్	7	35,000
సికెడియు ప్రభుత్వ	208	21,30,000
సికెడియు ప్రైవేట్	347	35,80,000
డప్పుకళాకారులు	2004	80,72,000
విభిన్నప్రతిభావంతులు	32,503	19,89,24,000
మత్స్యకారులు	6,044	251,12,000
కళాకారుల పెన్షన్	160	676,000
వృద్ధాప్య	1,23,660	50,76,16,000
సైనిక్‌వెల్ఫేర్	14	80,000
సింగిల్ ఉమెన్	8,217	3,37,84,000
తలసేమియా	72	7,60,000
కల్లుగీత కార్మికులు	4,443	1,79,32,000
చర్మకారులు	1,639	65,96,000
ట్రాన్స్‌జెండర్	74	3,52,000
నేత కార్మికులు	1,091	44,20,000
వితంతు	73,467	30,41,68,000
డీఎంహెచ్‌వో	1,633	2,13,23,000
మొత్తం	2,60,036	113,71,86,500

ఏలూరుసిటీ, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): నవంబరులో సామాజిక పింఛన్‌ల పంపిణీకి సంబంధించి జిల్లాలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 7గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభమవుతుంది. అనివార్య కారణాల వల్ల తీసుకోని వారికి 3వ తేదీన పంపిణీ చేస్తారు. జిల్లా వ్యాప్తంగా 2,60,036 మంది లబ్ధిదారులకు 113 కోట్ల71లక్షల 86 వేల 500 రూపాయలను 5,074 మంది గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తారని డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయ రాజు తెలిపారు.

చేస్తాం.. చూస్తాం..!

- అధికారుల నిర్లక్ష్యం.. నిర్వాసితుల పాలిట శాపం
- పరిహారం కోసం పాట్లు
- ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా కానరాని స్పందన
- నేడు నిర్వాసితులతో మంత్రి నిమ్మల సమావేశం
- సమస్యల పరిష్కారంపై ఆశాభావం

వేలేరుపాడు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా నష్టపోతున్న నిర్వాసితులకు పరిహారంగా ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు వారి ఖాతాల్లో జమ చేయగా తాజాగా మరో రూ.1100 కోట్లు ఇటీవల విడుదల చేసింది. అయితే గతంలో పరిహారం విడుదల చేసిన సమయంలో వివిధ కారణాలతో పలువురికి పరిహారం అందలేదు. నేటికీ అనేక మంది ఏలూరులోని ఎస్‌డీసీ కార్యాలయానికి పది నెలలుగా తిరుగుతూనే ఉన్నా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.

సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం

కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గృహాల నష్టపరిహారం విషయంలో అనేక తప్పులు దొర్లినా అధికారులు వాటిని సరి చేయడం లేదు. గృహ నష్టపరిహారానికి సంబంధించి ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా సర్వే చేయించి పరిహారానికి సంబంధించి జాబితాలు ఎస్‌డీసీ కార్యాలయానికి ఇచ్చారు. పరిహార చెల్లింపుల కోసం బిల్లు పెట్టే విషయంలో నిర్లక్ష్యం ఫలితంగా నిర్వాసితులు లక్షలాది రూపాయలు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. తమకు జరిగిన అన్యాయంపై ఎస్‌డీసీ కార్యాలయానికి వెళ్లి మొర పెట్టుకుంటే 'చేస్తాం.. చూస్తాం' అనే మాట తప్ప చేసిందేమి ఉండడం లేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల కోసం నిధులు విడుదల చేయడంతో బిల్లులు పెట్టే పనిలో (మిగతా 8వ పేజీలో)

నేడు మంత్రి నిమ్మల సమావేశం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం నిర్వాసితులతో శనివారం వేలేరుపాడులో సమావేశం కానున్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఈ సమావేశంలోనైనా మంత్రి అధికారులకు సూచనలు ఇచ్చి సరి చేయిస్తారని ఆశతో నిర్వాసితులు ఉన్నారు. మంత్రికి తమ గోడును తెలుపుతూ అర్జీలు సిద్ధం చేసుకుంటున్నారు.



● వేలేరుపాడులో నాగేశ్వరరావు అనే వ్యక్తికి చెందిన ఈ గృహానికి ఆర్‌అండ్‌బీ శాఖ సర్వే చేసి 21 లక్షల 36 వేలుగా అంచనా వేసి ఎస్‌డీసీ కార్యాలయానికి నివేదిక ఇచ్చారు. కార్యాలయ సిబ్బంది బిల్లులు పెట్టే సమయంలో కేవలం 2 లక్షల 18 వేలుగా నమోదు చేయడంతో దాదాపు 19 లక్షలు నిర్వాసితుడు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.
ఇదే విధంగా మరో 40 మందికి పరిహారం భారీగా తగ్గింది. పది నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తమ సిబ్బంది పొరపాటున నమోదు చేశారని సరి చేస్తామని చెబుతున్నారే తప్ప సవరించడం లేదు.

మధ్యాహ్న భోజన పథకం బియ్యం పక్కదారి..?

- ఏలూరులోని ఓ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు
- తనిఖీల పారదర్శకతపై సందేహాలు

ఏలూరు అర్బన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి):స్కూలు విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం(ఎండీఎం) బియ్యాన్ని పక్కదోవ పట్టించి విక్రయిస్తున్నారనే సమాచారంపై డీఈవో వెంకటలక్ష్మమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని ఓ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఎండీఎం విభాగం సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేశారు. అయితే ఈ తనిఖీలు మొక్కుబడిగా జరుగుతున్నాయని, హెచ్‌ఎం బియ్యాన్ని, ఇతర ఆహార పదార్థాలను విక్రయిస్తున్న విషయం స్కూలు టీచర్లతో సహా అందరికీ బహిరంగ రహస్యమేనని తెలుస్తోంది. నగరంలోని వన్‌టౌన్ పరిధిలో వున్న ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎండీఎంకు సంబంధించి ఏడు బస్తాల బియ్యాన్ని స్కూలు హెచ్‌ఎం భోజన పథకం కార్మికురాలి ద్వారా అక్రమంగా విక్రయించినట్టుగా ఆరోపణలు వచ్చాయి. స్కూలు ప్రాంగణం నుంచి ఓ ఆటోలో బియ్యం బస్తాలను తరలించి కార్మికురాలితో హెచ్‌ఎం విక్రయింపజేసినట్టు ప్రచారం జరుగుతోంది. తరచూ ఇలా చేయాలంటూ హెచ్‌ఎం ఒత్తిడి తెస్తుండడంతో విసుగు చెందిన ఆమె ఈ విషయాన్ని ఓ ఉపాధ్యాయుని దృష్టికి తీసుకెళ్లడంతో బహిర్గతమైంది. బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా ఫొటోలు తీసినట్టు సమాచారం. వీటి ఆధారంగానే డీఈవోకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. వీటిని తనిఖీ బృందాలు (మిగతా 8వ పేజీలో)

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు శాఖ, డి.నం.22 సి-14-11, గ్రౌండ్ ఫ్లోర్, బివికె మాల్, పుణ్యమూర్తుల వారి వీధి, పవర్‌పేట్, ఏలూరు, పశ్చిమగోదావరి-534002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0881-2240340, సెల్ నం.9347078103, 8925876329 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేదీ : 30.10.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



ఆక్వా చెరువుల ఉప్పునీరు పొలాల్లోకి చేరి ఎండిన ఈనిక దశలో ఉన్న వరిచేను

గింజ తయారు కాకుండా ఉన్న ధాన్యపు కంకులు

ఉప్పునీటి కష్టాలు

చౌడుబారుతున్న వరి పొలాలు

- ముప్పై ఎకరాల్లోకి చేరిన ఉప్పునీరు
- ఆకివీడులో కౌలు రైతుల గగ్గోలు
- పాలకులు, అధికారులు న్యాయం చేయాలని వినతి

ఆకివీడు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఆక్వా (రొయ్యల చెరువుల) రైతులు, ఐస్ పరిశ్రమల యాజమాన్యం వదిలిన ఉప్పునీటి వల్ల పొలాలు చౌడుబారి ఎండిపోయాయి. గుమ్ములూరు వైపు వెళ్లే రైల్వేగేటు సమీపంలోని సెలబోదెలోకి రొయ్యల చెరువులు, పరిశ్రమల ఉప్పునీరు తుఫాన్ సమయంలో వదిలేశారని రైతులు చెబుతున్నారు. ఆ బోదెలోని నీరు నీటి ప్రవాహ వడికి వెనక్కి తన్నడంతో ఉప్పునీరు ముప్పై ఎకరాలలోకి మోకాలు లోతు పైనే చేరిందని కౌలు రైతులు వాపోతున్నారు. ఈనిక దశలో ఉన్న ఆ పొలాల్లోని వరి కంకుల్లో లోపల గింజ తయారు కాకుండా ఉన్నాయి. ఈ ముప్పై ఎకరాలకు సంబంధించిన ఎనిమిది మంది కౌలు రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నామని మా పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అరువుపై ఎరువుల కొనుగోలు

అరువుపై ఎరువులను కొనుగోలు చేస్తే వర్తకులు పది రూపాయలు ఎక్కువ వేసుకోవడమే కాకుండా రూ.2 వడ్డీ కూడా వసూలు చేస్తున్నారని కౌలు రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికే ఎకరానికి ముప్పై వేలు పైబడి ఖర్చు అయిందని కౌలు రైతులు చెబుతున్నారు. ఒకపక్క పంట కాలువలను పరిరక్షించాలని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు పటిష్ట చర్యలు చేపడుతుంటే మరోపక్క ఆక్వా రైతులు, పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉప్పునీటిని వదిలేస్తున్నారంటున్నారు. డిప్యూటీ స్పీకర్ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపిస్తున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ..

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఆక్వా చెరువుల రైతులు ఉప్పునీటిని కాలువల్లోకి వదులుతున్నారని తెలుస్తుంది. నీటి సంఘం అధ్యక్షులు స్పందించి ఉప్పునీరు పంటబోదెల్లోకి వదలకుండా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు. పాలకులు,అధికారులు సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతున్నారు. మీడియా దృష్టికి సమస్యలు తీసుకెళితే సంబంధిత అధికారులు కౌలు రైతులకు వచ్చే సబ్సిడీలు రాకుండా చేస్తామని హెచ్చరిస్తున్నట్టు తెలుస్తుంది.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



పంట బోదెల్లోకి ఉప్పునీరు వదలొద్దని సూచిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు ఆశయానికి ఆక్వా చెరువులు రైతులు, పరిశ్రమల యాజమాన్యం తూట్లు పొడుస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించింది. అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నాం. ఇప్పుడు పైసా కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఆదుకోవాలి.

- నిమ్మల పద్మారావు
కౌలురైతు, మాదివాడ, ఆకివీడు

సెలబోదెలోకి వదిలిన ఉప్పునీరు



తుఫాన్ సమయంలో సెల బోదెలోకి ఆక్వా రైతులు, పరిశ్రమల యాజమాన్యం ఉప్పు నీటిని వదిలేశారు. సెలబోదె వడి వెనక్కి తన్నడంతో పంట పొలాల్లోకి నీరు చేరింది. దీనివల్ల కంకులకు ధాన్యం కనబడుతున్నా లోపల గింజ ఉండదంటున్నారు. ఇప్పటికే అప్పులు చేసి రూ.30వేలు పైనే పెట్టుబడులు పెట్టాం. ఇరవై రోజుల్లో చేతికందే సమయంలో ఈవిధంగా జరగడంతో కుదేలయ్యాం. పాలకులు, అధికారులు సమస్య పరిష్కరించి న్యాయం చేయాలి.

- ఏలూరి శ్రీను
కౌలురైతు, మాదివాడ, ఆకివీడు

వరి పంట జాగ్రత్తలు

పెనుమంట్ర, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో వరి పంట 15.58 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. ప్రస్తుతం పంట పూత దశ, పాలు పోసుకునే దశ, గింజ గట్టిపడే దశ, కోత దశలలో ఉన్నాయి. బాపట్ల, పల్నాడు, నంద్యాల, ఇతర జిల్లాల్లో ఆలస్యంగా నాటిన పంటలు పిలకల చేసే దశ నుంచి పొట్ట దశలో ఉన్నాయి. కృష్ణా, గోదావరి డెల్టాలో ఎక్కువగా పంట పూత దశ, పాలు పోసుకునే దశ నుంచి కోత దశ వరకు ఉంది. ముఖ్యంగా ఎంటీయూ 1061 ఎంటీయూ 1318, స్వర్ణ, సంపద స్వర్ణ, బీపీటీ 5204 మొదలైన రకాలు పూత దశలో వర్షాలు కురిసినప్పుడు సంపర్కం జరగకపోవడం వల్ల తాలు గింజలు ఏర్పడుతాయి. అదేవిధంగా, ఎంటీయూ 1318, ఎంటీయూ1262, ఎంటీయూ 1121 వంటి రకాలలో గొలుసు కట్టు దగ్గరగా ఉండడం వల్ల గింజ రంగు మారడం, మాని పండు తెగులు వచ్చే అవకాశం ఉంది. నిరంతర వర్షాల వల్ల గింజలో నిద్రావస్థ తొలగి మొలక వచ్చే అవకాశం ఉంది. బ్యాక్టీరియా ఎండాకు తెగులు, మాగుడు తెగులు వ్యాపించే ప్రమాదం ఉంది. బీపీటీ 5204, పీఎల్ 1100 వంటి నిద్రావస్థ లేని రకాలలో గింజలు వెంటనే మొలకెత్తే అవకాశం ఉంది.

వర్షాల వల్ల చేలు వాలిపోతే..

- పాలు పోసుకునే దశలో ఉన్న స్వర్ణ, సంపద స్వర్ణ, బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638 మొదలైనవి వర్షాల వల్ల పడిపోతే పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలి.
- చిన్న కాలువల ద్వారా నీటిని తొలగించాలి, ఎక్కువగా నీరు నిలిచిన చోట పెద్ద కాలువలు చేసి మోటార్ల ద్వార నీటిని తొలగించాలి.
- గింజలు రంగు మారడం, మాగుడు తెగులు, మాని పండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరాకు 200 మిల్లీలీటర్లు ప్రోపికోనాజోల్ పిచికారీ చేయాలి.

గింజ గట్టిపడే దశలో వర్షాలకు గురైతే..

- పొలంలో నీరు అంతర్గత కాలువల ద్వారా తొలగించాలి.
- నిలిచిన లేదా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనపడితే, ఉప్పు ద్రావణం (50 గ్రాములు స్ఫటిక ఉప్పు, లీటరు నీటికి) కలిపి పిచికారీ చేయాలి. మొలకలు రంగు మార్పును తగ్గిస్తుంది.

కోత సమయంలో వర్షాలకు చేను పడిపోతే..

గింజ తోడుకొని లేదా గట్టి పడే దశలో లేదా కోత దశలో అకాల వర్షాల వల్ల మొక్క పడిపోయి నేలకు ఒరిగే అవకాశం ఉంది. పడిపోయిన చేనుల నుంచి వచ్చే ధాన్యం మిల్లింగ్ సమయంలో విరిగిపోయి నూక ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. కోత కోసిన పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్టయితే నీరు పూర్తిగా బయటకు పోవడానికి కాలువలు ఏర్పాటు చేసుకోవాలి. గింజ మొలకెత్తకుండా ఉండేందుకు ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. నిద్రావస్థ లేనటువంటి సాంబ, మసూరి వంటి రకాలు, నిద్రావస్థ ఉన్న రకాలలో వారం రోజులు పాటు చేను పడిపోయి నీట మునిగినప్పుడు మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుంది. దీనిని నివారించడానికి చేనుకు సమతుల్యంగా ఎరువులు వేయడం సిఫారసు మేరకు పొటాష్ వేయడం, వెదజల్లిన పద్ధతిలో ఎక్కువ విత్తనం వేయకుండా ఉండడం. అవసరానికి మించి నీరు పెట్టకుండా ఉంటే చేను పడడాన్ని తగ్గించవచ్చు. వారం రోజులు కంటే ఎక్కువ రోజులు నీట మునిగితే గింజలు మొలక వచ్చే అవకాశం ఉంది.





మద్ది ఆంజనేయస్వామి.. మద్దిలో మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

మద్ది ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్, అక్టోబరు 31 : కార్తీకమాసం పురస్కరించుకుని గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం ప్రాతఃకాలార్చన, తోమాలసేవ, యాగశాలలో హోమాలు నిర్వహించిన అనంతరం సప్తాహ మహోత్సవ మహాపూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలను దేవస్థానం అధికారులు పర్యవేక్షించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.

రేపు శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవం



పుష్కరిణి మధ్యన మండపాన్ని సుందరీకరిస్తున్న సిబ్బంది

ద్వారకాతిరుమల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): క్షీరాబ్ది ద్వాదశి పర్వదినాన స్థానిక నృశింహసాగరం (సుదర్శన పుష్కరిణి)లో ఆదివారం రాత్రి తెప్పోత్సవ నిర్వహణకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పుష్కరిణిని సుందరీకరించేందుకు, అందులో తూడును సిబ్బంది తొలగించి సుందరంగా తీర్చిదిద్దారు. ఉభయదేవేరులతో చినవెంకన్న పుష్కరిణిలో విహరించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సాగర పరిసరాలను విద్యుత్ దీపతోరణాలతో అలంకరిస్తున్నారు. పుష్కరిణి మధ్యలో ఉన్న మండపాన్ని రంగులతో ముస్తాబు చేస్తున్నారు. ఉభయనాంచారులతో కొలువైన శ్రీవారు ఆదివారం సాయంత్రం తొళక్క వాహనంపై తిరువీధుల్లో ఊరేగి తర్వాత రాత్రి 8 గంటల సమయంలో పుష్కరిణి వద్దకు చేరుకుంటారు. అనంతరం జరిగే తెప్పోత్సవ వేడుకను వీక్షించేందుకు భక్తులు తరలిరావాలని ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి కోరారు.





ఏలూరు-తూర్పువీధి గంగానమ్మ, జాతరలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్



జాతర ముడుపులకు విచ్చేసిన ఎమ్మెల్యే చంటి, మేయర్ నూర్జహాన్

సుఖ సంతోషాల కోసమే జాతర

తూర్పువీధి గంగానమ్మ ఆలయంలో ముడుపు కట్టిన ఎమ్మెల్యే చంటి

ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఏలూరు నగర ప్రజల సుఖసంతోషాల కోసమే గంగానమ్మ జాతర నిర్వహిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. తూర్పు వీధిలోని గంగానమ్మ, మహాలక్ష్మమ్మ, పోతురాజు బాబు కొలువులు, జాతర నిర్వహణకు శుక్రవారం ఎమ్మెల్యే చంటి సంప్రదాయ బద్ధంగా ముడుపుకట్టే కార్యక్రమాన్ని నిర్వహించి పందిరి రాట వేశారు. మేళ తాళాలు, బాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జాతర కన్వీనర్లు వంకినేని భానుప్రకాశ్, జిల్లెళ్ళమూడి నరసింహారావు, కలగర శివరామకృష్ణ, మాజీ కార్పొరేటర్ మారం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపువీధి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే చంటి దంపతులు ముడుపు కట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. పడమరవీధిలోని పాత గంగానమ్మ అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి స్నానం చేయించడం, పోణంగి రోడ్డులోని జరుగులమ్మ ఆలయం వద్ద ముడుపు కట్టడం, మార్కండేయ స్వామి ఆలయం వద్ద రాట వేశారు. కార్యక్రమాల్లో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, యుడా చైర్మన్ పెద్దిబోయిన వాణీశివప్రసాద్, కంప్యూటర్ ప్రసాద్, దక్షిణపువీధి కమిటీ గౌరవ అధ్యక్షుడు నూకల రామకృష్ణ, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం !

మంత్రి లోకేశ్ చర్చలతో రైతుల్లో చిగురించిన ఆశలు

- స్థానిక వ్యాపారుల సిండికేట్‌ను నియంత్రించాలని డిమాండ్
- నాణ్యత సీడ్, ఫీడ్‌లపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలని విన్నపం

రైతుల హర్షం



ఆకివీడురూరల్ అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : నష్టాల ఊబిలో కూరుకుపోతున్న ఆక్వారైతులను ఆదుకునేందుకు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేశ్ ఆస్ట్రేలియా సీఫుడ్స్ ప్రతినిధులుతో జరిగిన చర్చలు రైతులలో ఆశలు చిగురిస్తున్నాయి. నాణ్యతలేని సీడ్, ఫీడ్‌లు, వ్యాపారులు సిండికేట్‌తో తీవ్రంగా నష్టపోతున్న ఆక్వారంగంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేసిన పన్నులు పరిస్థితిని మరింత దిగజార్చాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో అధఃపాతాళానికి చేరుకున్న ఆక్వారంగం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఊపిరి పీల్చుకుంది. ఆక్వారంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అసెంబ్లీలో స్థానిక మార్కెట్‌కు ప్రాధాన్యమివ్వడం, విద్యార్థులకు పౌష్టికాహారంగా గుడ్డు మాదిరిగా, రొయ్యలను చేర్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటన చేశారు. దీనిలో భాగంగానే రాష్ట్రమంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియా సీఫుడ్స్ ఆస్ట్రేలియా ప్రతినిధులుతో ఆక్వారంగంలో పరస్పర సహకారం అందిపుచ్చు కునేందుకు ముందుకురావాలని విన్నవించారు. ఆక్వా ఎగుమతులు ప్రధానంగా చైనా, అమెరికాకు ఎక్కువగా, మిగిలినవి యూరప్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా విధించిన పన్నులతో ఎగుమతులు మందగించాయి. దీని ప్రభావం రైతులపై పడకుండా ఇతర దేశాలతో ఎగుమతులు విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

వ్యాపారుల సిండికేట్‌ను నియంత్రించాలి

రొయ్యసాగుపై వ్యాపారులు నియంత్రణ ఎక్కువగా ఉంటుంది. సీడ్ హేచరీలు, ఫీడ్ కంపెనీలు, ఉపయోగించే మందుల కంపెనీలు, ఎగుమతి చేసే కోల్డ్ స్టోరేజీలు అన్నీ కొద్దిమంది వ్యాపారులు చేతులలో ఉండడంతో వారు రొయ్యల సాగును నియంత్రిస్తున్నారు. ఎంత సీడ్, ఫీడ్ అమ్మకాలు జరిగాయో దానిని బట్టి సాగు ఎంత విస్తీర్ణంలో జరుగుతుందో వారికి తెలిసిపోతుంది. ఈలోపు వ్యాధులు సోకినా, వైట్‌కట్ వచ్చినా, వైరస్, విబ్రియో వంటివి వచ్చినా వెంటనే ధరలు మారిపోతుంటాయి. రైతులు దగ్గరనుంచి ఏ కౌంటు వస్తుందో ఆ కౌంటు కొనుగోలు లేదని వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి చెబుతారు. దీంతో చేసేది లేక నిల్వ చేసుకోలేక అయినకాడికి అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఈ వ్యాపారస్థులు సిండికేట్‌ను నియంత్రించాలని, లేనిపక్షంలో ఆక్వారంగంలో రైతులు తీవ్రంగా నష్టపోతారని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


ఆక్వాకు ఊపిరిపోసినట్టే



అధిక లాభాలు ఆర్జించిన ఆక్వారంగం ప్రస్తుతం దయనీయ పరిస్థితిలో ఉంది. సాగు చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆశాజనకంగా ఉన్నాయి. కుదేలవుతున్న ఆక్వారంగానికి ఊపిరిపోసినట్టే. సాగు చేసేందుకు కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. అంతర్జాతీయ మారకద్రవ్యం ఆర్జించే ఆక్వారంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- మద్రివాడ వెంకట్రావు, ఆక్వారైతు చినకాపవరం

వ్యాపారులపై నియంత్రణ ఉండాలి



ఆక్వారంగం బలపడాలంటే నాణ్యమైన సీడ్, ఫీడ్ వ్యాపారస్థులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ఎగుమతులు ప్రోత్సహిస్తూనే స్థానికంగా ఉండే సమస్యలను చక్కదిద్దాలి. గత ప్రభుత్వ హయాంకన్నా కూటమి ప్రభుత్వ వచ్చాక ప్రోత్సాహం పెరిగింది. వ్యాపారస్తుల సిండికేట్, పుట్టగొడుగులుగా పెరిగిపోతున్న హేచరీలును కట్టడి చెయ్యాలి. ధరలు నియంత్రణ చెయ్యాలి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆక్వారంగంపై దృష్టిపెడుతూ ఉండాలి.

- భూపతిరాజు తిమ్మరాజు
తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సిద్ధాపురం



ఉండి మండలం కోలమూరు వద్ద ఎన్‌హెచ్ రహదారి మధ్యలో గొయ్యి



ఉండి-రామాపురం వద్ద రహదారి మధ్యలో భారీ గొయ్యి

ప్రోబ్లమ్స్ జోన్

పశ్చిమ గోదావరి జిల్లాలోని పలు గ్రామాల రహదారుల్లో ఇటీవల కురిసిన ఎడతెరపిలేని భారీ గోతులు ఏర్పడ్డాయి. ఆయా రోడ్ల మీదుగా ప్రయాణం నరక ప్రాయమేనంటూ వాహనదారులు గగ్గోలు చెందుతున్నారు. వర్షాలు తగ్గినందున పాలకులు, అధికారులు దృష్టి పెట్టి గోతులు పూడ్చించాలని కోరుతున్నారు.

రోడ్లు తూట్లు

ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ఉండి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఉండి-చేబ్రోలు జాతీయ రహదారికి తూట్లు పడ్డాయి. ప్రయాణికులు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి పలు చోట్ల భారీ గోతులు పడ్డాయి. పెచ్చులుపెచ్చులుగా ఊడిపోయి రహదారి గోతులుగా మారింది. తక్షణమే ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. భీమవరం నుంచి ఉండి మీదుగా పాములపర్రు, కోలమూరు, ఉప్పులూరు రోడ్, పాందువ్వరోడ్, ఆరేడు మీదుగా గణపవరం-తాడేపల్లిగుడెం ఆర్టీసీ బస్సులు ప్రయాణిస్తుంటాయి. తాడేపల్లిగుడెం, చేబ్రోలు, నారాయణపురం మీదుగా ఏలూరు బస్సులు, వాహనాలు వెళ్తుంటాయి. వర్షాకాలం పూర్తికాక ముందే ఈ రహదారి అధ్వారంగా మారాయి. పాలకులు, అధికారులు శ్రద్ధ చూపి మరమ్మతులు చేపట్టి అభివృద్ధి చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



చెట్టు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న గొయ్యి

గొయ్యి ప్రమాదకరం

పెనుగొండ, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలం సిద్ధాంతం-పెనుగొడ రహదారి వడలి గ్రామం వద్ద భారీ వృక్షం ఇటీవల వర్షాలకు పంట కాలువ వైపు నేలకొరిగింది. ఈ చెట్టుతో పాటుగా మొదలులో భారీగా గొయ్యి ఏర్పడింది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఈ గొయ్యి రహదారి పక్కనే కావడంతో ఏమాత్రం వాహనదారులు ఆదమరుపుగా వస్తే పెనుప్రమాదం జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఆ వృక్షాన్ని తొలగించి గొయ్యి పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.





భయానకంగా వున్న కొఠాలపర్రులో పంట కాలువపై వంతెన.. రామన్నపాలెం వెళ్లే వంతెన దృశ్యాలు

భయం భయంగా వంతెనలు

పెనుగొండ, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):కొఠాలపర్రులో పంట కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో ఈ వంతెన మీదుగా వెళ్లే వాహనదారులు పలు ప్రమాదాలు పాలవుతున్నారు. ఈ వంతెనకు రెండు వైపులా సైడ్ వాల్స్ లేవు. ఈ వంతెన పెద్దగా నిర్మించాలని గతంలో పలు మార్లు అధికారులకు వినతులు సమర్పించినా ఫలితం లేకపోయింది. కనీసం వంతెనకు రెండువైపులా సైడ్ వాల్స్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

● మండలంలోని వడలి నుంచి రామన్నపాలెం వెళ్లే రహదారిలో పంట కాలువపై ఉన్న వంతెన ప్రమాదకరంగా ఉంది. సాయంత్రం సమయంలో వంతెన మీదుగా వెళ్లే సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా కాలువలో పడి గాయాలు పాలవ్వాల్సిందే. అధికారులు ఇప్పటికైనా స్పందించి వంతెనకు సైడ్‌వాల్స్ నిర్మించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.



తాళ్లకోడు ఇళ్ల స్థలాల్లో రహదారి దుస్థితి

తాళ్లకోడులో నరకప్రాయమే

- చెరువులను తలపిస్తున్న రహదారులు
- అడుగు బయట పెట్టలేని పరిస్థితి
- తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన

ఆకివీడురూరల్, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): ఆకివీడు పేదల కోసం తాళ్లకోడులో ఏర్పాటు చేసిన ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు పూర్తిచేసి నివసిస్తున్న లబ్ధిదారుల ఇబ్బందులు వర్ణనాతీతం. వర్షం పడిందంటే అడుగు బయట పెట్టలేమని, మురుగునీరు, వర్షపునీటితో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గృహాలకు రోడ్లు ఆనవాళ్లు కూడా లేవని వాపోతున్నారు. రాత్రిపూట ప్రయాణించాలంటే నరకప్రాయంగా ఉందని తెలుపుతున్నారు. అధికారులు వస్తున్నారు, వెళుతున్నారే తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపిస్తున్నారు. తాగునీరు లభించడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని, రోడ్లు, కచ్చా డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతున్నారు.



జారుడుగా మారిన సమతానగర్ రోడ్డు

జారుడు బల్లగా సమతానగర్ రహదారి

ఆకివీడు : చిన్నపాటి వర్షం కురిస్తేనే సమతానగర్ రహదారి జారుడుబల్లగా తయారవుతోంది. సమతానగర్ వాసులతో పాటు ఈ రహదారి మీదుగా సుమారు ఆరేడు గ్రామాల ప్రజలు సాగిస్తున్న రాకపోకలు జరగడం లేదు. మోటారు వాహనాలు, పాదచారులు పడిపోతున్నారు. స్థానిక మినీ బైపాస్ రోడ్డు పెద్దపెద్ద గోతులతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

ఉండ్రాజవరం జంక్షన్ వంతెన పనుల జాప్యానికి కారణమేంటి ?

» పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి ఆగ్రహం


ఎన్‌హెచ్ అధికారితో మాట్లాడుతున్న కలెక్టర్

భీమవరంటౌన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : తణుకు-ఉండ్రాజవరం జంక్షన్ వద్ద వంతెన నిర్మాణ పనుల జాప్యంపై పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్‌లో తణుకు మండలం ఉండ్రాజవరం కూడలి వద్ద వంతెన నిర్మాణ పనుల జాప్యాన్ని సమీక్షించేందుకు ఎన్‌హెచ్ అధికారి, కాంట్రాక్టరు సహాయకుడితో మాట్లాడారు. వంతెన నిర్మాణంలో జాప్యానికి కారణం ఏమిటని నిలదీశారు. ప్రాణాలు పోతున్న పట్టించుకోరా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇద్దరు మరణించారని, ఒకరికి కాళ్లు విరిగిపోయాయి అనే సమాచారం ఉందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిలిచినప్పుడు కాంట్రాక్టర్ రాకుండా మీరెందుకు వచ్చారని కాంట్రాక్టరు సహాయకుడిని నిలదీశారు. వంతెన నిర్మాణం వెంటనే చేపట్టి పూర్తి చేయకపోతే కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా చర్యలు తప్పవని హెచ్చ రించారు. సమావేశంలో ఎన్.హెచ్ పీడీ బి.కృష్ణమూర్తి, కాంట్రాక్టరు సహాయకుడు పాల్గొన్నారు.

ఐక్యరాజ్యసమితి సదస్సుకు ఏలూరు ఎంపీ మహేశ్



ఏలూరుటూటౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): లింగ సమానత్వం, మహిళా సాధికారతపై ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వం నిర్వహించే సదస్సుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ హాజరవుతున్నారు. ఈనెల 2 నుంచి 8వ తేదీ వరకు నార్వే రాజధాని ఓస్లోలో సదస్సు జరగనుంది. ఈ సదస్సు మన దేశం నుంచి ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

రేవులో రాకపోకల పునరుద్ధరణ


పంటులో ప్రయాణికులు

నరసాపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): నరసాపురం-సఖినేటిపల్లి రేవుల మధ్య శుక్రవారం గోదావరిలో రాకపోకల్ని పునరుద్ధరించారు. తుఫాన్ కారణంగా గత ఆరు రోజులుగా రాకపోకల్ని అధికా రులు నిలిపివేశారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణ స్థితికి చేరడంతో ఆర్డీవో దాసిరాజు అనుమతి ఇచ్చారు. ఈమేరకు రేవుల్లో సందడి కనిపించింది. స్టీమర్‌రోడ్, మార్కెట్‌లో రద్దీ కనిపించింది. లంక గ్రామస్థులు పెద్దఎత్తున పట్టణానికి వచ్చి నిత్యావసరాలు కొనుగోలు చేసుకున్నారు. కాలేజీ, స్కూల్ విద్యార్థులు రేవు దాటి పట్టణానికి వచ్చారు.

బాల బాలికలకు రేపు ఉమ్మడి జిల్లా ఈత పోటీలు

ఏలూరు రూరల్, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): ఏలూరులోని బిశ్వనాథ్ భర్తియా స్విమ్మింగ్ పూల్‌లో నవంబరు రెండో తేదీన ఏలూరు జిల్లా ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల జూనియర్, సబ్ జూనియర్ బాల బాలికలకు ఈత పోటీలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి ఐ. మల్లికార్జున్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 విభాగాలుగా ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో ఈనెల 22, 23 తేదీలలో విశాఖపట్నంలో జరిగే సబ్ జూనియర్, జూనియర్ ఈత పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వివరాలకు 94403 37313 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.



రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమం ర్యాలీలో నిట్ విద్యార్థులు

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

తాడేపల్లిగూడెం, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): భారతదేశం ఒక్కటిగా ఉండాలని దేశంలోని సంస్థానాలన్నీ విలీనం చేసిన ఘనత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కుతుందని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేట్ డాక్టర్ శ్రీనివాసన్ కొనియాడారు. శుక్రవారం తాడేపల్లిగూడెం ఏపీ నిట్ ప్రాంగణంలో 'రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ మొదటి ఉపప్రధానిగా, హోంమంత్రిగా తనదైన ముద్రవేశారని తెలిపారు. అంతరం నిట్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తొలుత పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిట్ సాస్ అసిస్టెంట్ సాయిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు కథా రచయిత్రి సత్యవతికి కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం


దివ్యాంగులకు పరికరాలు అందజేస్తున్న మదుపల్లి మోహన్‌గుప్తా

ఏలూరు రూరల్, అక్టోబరు 31, (ఆంధ్రజ్యోతి) : గుప్తా ఫౌండేషన్ ద్వారా తన పుట్టినరోజు సందర్భంగా ప్రతీ ఏడాది అందించే శ్రీకృష్ణమూర్తి సాహిత్య పురస్కారాన్ని ఈ ఏడాది ప్రఖ్యాత తెలుగు కథా రచయిత్రి ఈ.సత్యవతికి త్వరలో అందిస్తామని గుప్తా ఫౌండేషన్ ఫౌండర్, మేనేజింగ్ ట్రస్టీ ఎంఎం గుప్తా ప్రకటించారు. శుక్రవారం ఏలూరులో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ఆమెకు పురస్కార ప్రశంసాపత్రంతో పాటు రూ.3 లక్షల నగదు కూడా అందజేస్తామని తెలిపారు. 1989లో గుప్తా ఫౌండేషన్ ప్రారంభించి 1994లో తన తండ్రి పేరు మీద కృష్ణమూర్తి సాహిత్య పురస్కా రాన్ని అందజేస్తు న్నట్టు తెలిపారు. సామాజిక సేవల్లో భాగంగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రెడ్‌క్రాస్ భవనం తలసేమియా బ్లాక్‌పై రెండో అంతస్తు నిర్మాణానికి రూ.60 లక్షలు, శ్రీపర్రులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ20 లక్షలు అందిస్తామని ప్రకటిస్తారు. రూ.లక్ష వ్యయంతో 15మందికి పోలియో వ్యాధిగ్రస్తులకు కృత్రిమ అవయవాలు, కాళిపర్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆడిటర్ డీవీ సుబ్బారావు, అంబికా గ్రూప్ సంస్థల అధినేత అంబికా కృష్ణ, నగర ప్రముఖులు మోహన్‌గుప్తాను కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు.

సినీ గాయకుడు 'రాజు' ఇక లేరు

» హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి.. చిట్టవరంలో విషాదం


రాజు(ఫైల్)

నరసాపురం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సినీ గాయకుడు గోగులమండ రాజు(40) ఇకలేరు. శుక్రవారం తెల్లవారు జామున హైదరాబాద్‌లో గుండెపో టుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాత్రి ఆయన మృతదేహం స్వగ్రామం చిట్టవరానికి చేరుకుంది. గ్రామస్థులతో పాటు పలువురు ప్రముఖులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పీజీ వరకు వైఎన్‌కాలేజీలో చదువుకున్నారు. చిన్నతనం నుంచి సంగీతంపై మక్కు వతో స్కూల్‌స్థాయి నుంచి పలు పోటీల్లో పాల్గొని అవార్డులు గెలుచుకున్నారు. కాలేజీ, డిగ్రీలో ఉన్నప్పుడే ఆర్కెస్ట్రా, పాటల పోటీల్లో పాల్గొంటూ సింగర్‌గా గుర్తింపు పొందారు. పాడుతాతీయగా.. కార్యక్రమంలో పాల్గొని గాయకుడు బాలసుబ్రహ్మణ్యం దృష్టిలో పడ్డారు. తొలిసారిగా హీరో వెంకటేశ్ నటించిన లక్ష్మి చిత్రంలో లక్ష్మీ బావా.. లక్ష్మీబావా పాటతో సినీరంగంలో గుర్తింపు పొందారు. ఆ తరువాత పలు చిత్రాల్లో పాటలు పాడారు. హైదరాబాద్‌లో స్థిరపడి తరచూ స్వగ్రామానికి వస్తూ ఉండేవారు. ఆయన మృతి చెందిన వార్తను తీరప్రాంత వాసుల జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్న వయస్సులో అకాల మృతి చెందడం పలువురిని చలింపజేసింది. ఈ ఘటనతో ఆయన స్వగ్రామం చిట్టవరంలో విషాదం అలుముకుంది. శనివారం ఆయన అంత్యక్రియలు గ్రామంలో జరగనున్నాయి.

శభాష్.. పోలీస్

» గత ఏడాది డెడ్‌బాడీ పార్శిల్ కేసును వారం రోజుల్లోనే ఛేదించినందుకు కేంద్ర హోం శాఖ ప్రశంసలు

» పశ్చిమ ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ, ఎస్‌ఐలకు అవార్డుల ప్రకటన.. త్వరలో ప్రదానం


గత ఏడాది డిసెంబరు 27వ తేదీన నిందితులను అరెస్ట్ చేసి కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నయీం, ఏఎస్పీ భీమారావు, డీఎస్పీ జయసూర్య తదితరులు

భీమవరం క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): 2024 డిసెంబరు 19వ తేదీ.. ఉండి మండలం యండగండిలోని ముదునూరి రంగరాజు నివాసానికి ఓ చెక్క పెట్టె పార్శిల్ వచ్చింది. గృహ నిర్మాణ సామగ్రి వచ్చినట్టు చెప్పడంతో ఆయన కుమార్తె తీసుకుని ఓపెన్ చేసి చూస్తే అందులో ఓ మృతదేహం వుంది. దానిని చూసి ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి గురై పోలీసులకు సమాచారం అందించింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిలించిన ఈ కేసు లోతుల్లోకి వెళ్లే కొద్దీ విస్తుబోయే, నమ్మలేని నిజాలు వెలుగుచూశాయి. 40 ఏళ్లలో ఇలాంటి కేసును జిల్లా పోలీసులు ఎదుర్కోలేదు. దీనిని ఒక సవాల్‌గా తీసుకుని కేవలం వారం రోజుల వ్యవధిలో ఛేదించి నిందితులను కటకటాల వెనక్కునెట్టారు. ఇందుకుగాను సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్, కేంద్రీయ గృహ మంత్రి దక్షత పదక్‌లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, భీమవరం డీఎస్పీ ఆర్‌జీ జయసూర్య, ఉండి ఎస్‌ఐ నజీరుల్లాలకు నాలుగు అవార్డులు ప్రకటించారు. త్వరలో వీటిని అందించనున్నారు.

కేసులోకి వెళితే..

కృష్ణా జిల్లా మల్లంపూడికి చెందిన శ్రీధర్ వర్మ అనే వ్యక్తికి కాళ్ల మండలం ఇస్కులంకకు చెందిన ఎలిజిబెత్‌రాణితో వివాహమైంది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. వీరు కాళ్ల మండలం గాంధీ నగర్‌లో ఉండేవారు. శ్రీధర్‌వర్మ తల్లిదండ్రులు కోపల్లెలో చేపల చెరువుపై కాపలా ఉండేవారు. శ్రీధర్‌వర్మ ఉండి మండలం యండగండికి చెందిన రేవతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆమె రెండో భార్య. మూడో భార్య సుష్మను కాళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని అక్కడ ఉంచాడు. వారికి పదేళ్ల కుమార్తె. అతను రేవతి అక్క తులసి, తండ్రిల ఆస్తిపై కన్నేసి, ఎలాగైనా కాజేయాలని పన్నాగం పన్నాడు. తులసి ఇల్లు నిర్మించుకుంటుండగా ఆమెకు ముందుగా రెండుసార్లు గృహోపకరణ సామగ్రి పార్శిల్స్ వచ్చాయి. అది తెలుసుకుని రేవతి, సుష్మతో కలిసి వారిని భయపెట్టి ఆస్తి రాయించుకోవాలని పన్నాగం పన్నాడు.

ఈ క్రమంలో గాంధీనగర్‌కు చెందిన అమాయకుడైన బర్రె పర్లయ్యను కూలి పని ఉందని తీసుకు వెళ్లి కారులో ఎక్కించుకుని హత్య చేశారు. ఆ మృతదేహాన్ని చెక్క పెట్టెలో పార్శిల్ చేసి ఒక ఆటో డ్రైవర్‌తో యండగండిలోని రేవతి అక్క నివాసానికి పార్శిల్ పంపించాడు. వారు పార్శిల్ ఓపెన్ చేసి చూడగా కుళ్లిపోయిన మృతదేహం కనిపించింది. దీంతో భయాందోళనలకు గురై పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. శ్రీధర్‌వర్మ, రేవతి, సుష్మలను తమదైన శైలిలో విచారించేసరికి తామే నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. నిందితులపై 252/2024 అండర్ సెక్షన్ 194 బిఎన్‌ఎస్‌ఎస్ ఆల్టర్ 2, 103, 61 (2), ఆర్/డబ్ల్యు 3 (5), బిఎన్‌ఎస్ కింద ఉండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.


విలేకరులతో మాట్లాడుతున్న విచారణాధికారి శంకర వరప్రసాద్

'నేలపై గర్భిణి ప్రసవం'పై విచారణ

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో గతఏడాది అక్టోబర్‌లో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా క్యాజువాలిటిలో నేలపై మహిళ ప్రసవించడంపై శుక్రవారం సమగ్ర విచారణ నిర్వహించారు. విశాఖపట్నం డీసీహెచ్‌ఎస్ శంకర వరప్రసాద్ ఈ విచారణ చేపట్టారు. ఆ సమయంలో ప్రసవించిన మహిళ వై.శకుంతల, అప్పట్లో విధులు నిర్వహించిన సిబ్బందిని వేర్వేరుగా విచారించారు. ఈ విచారణ అనంతరం సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని విచారణ అధికారి శంకర వరప్రసాద్ తెలిపారు. ఈ విచారణలో సూపరింటెండెంట్ వి.రవిప్రసాద్, అప్పటి గైనకాలజిస్ట్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

15 మంది చిన్నారులకు రక్తమార్పిడి


తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి చేస్తున్న దృశ్యం

ఏలూరు క్రైం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి):ఏలూరు రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో 15 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్, ఎనీమియా వ్యాధి చిన్నారులు నిరంతర రక్తమా ర్పిడి, మందుల ద్వారా మాత్రమే వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచు కోవడానికి అవకాశం ఉంటుందని, ఇందుకు స్వచ్ఛంద రక్తదాతల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. దాతలు రక్తమార్పిడి చికిత్సకి ఉపయోగించే ఫిల్టర్ బ్యాగులను అందించాలని కోరారు. శుక్రవారం తలసేమియా చిన్నారులు వారి సహాయకులకు 35 మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన దాత మానేపల్లి సత్యనారాయణకి అభినందనలు తెలిపారు. చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ ఎస్. ఆల్బర్ట్, డాక్టర్ యువిఎన్ శాస్త్రి, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి బెన్నీ, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

జబ్బు పడిన గొర్రెల విక్రయం

» అత్తిలి పోలీసులకు నలుగురిపై ఫిర్యాదు

అత్తిలి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): అత్తిలిలో వ్యాధి వచ్చిన గొర్రెలను కోసి ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారనే ఆరోపణపై నలుగురిపై అత్తిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు అత్తిలి పంచాయతీ కార్యదర్శి జి.భాస్కర్ తెలిపారు. అత్తిలి కబేళా వద్ద శ్రీశైలం నుంచి జబ్బున పడిన గొర్రెలను తీసుకొచ్చి కోసి రేలంగి తదితర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రజల ఫిర్యాదు మేరకు పశు సంవర్ధక శాఖ సహాయకుడిని రప్పించి గొర్రెలను పరీక్షించగా వాటికి అంటు వ్యాధి వచ్చినట్టు గుర్తించామన్నారు. ఈ ఘటనపై నలుగురిపై అత్తిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు అత్తిలిలో శనివారం మాంసం విక్రయదారులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పశు సంవర్ధక శాఖ వారు గొర్రెలను పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతే విక్రయించాలన్నారు. దీనిపై పంచాయతీ వారు స్టాంపింగ్ వేస్తారని తెలిపారు. దానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు.

మహిళ మెడలో బంగారపు గొలుసు చోరీ

భీమడోలు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వెళుతున్న మహిళ మెడలో బంగారపు గొలుసును గుర్తుతెలియని దుండగులు లాక్కెళ్లిన ఘటన కురెళ్లగూడెం జాతీయ రహదారిపై జరిగింది. ఉంగుటూరు మండలం కైకరం గ్రామానికి చెందిన మూగంటి కుమారి కురెళ్ళగూడెం వెళ్తోంది. అదే సమయంలో కొండాలమ్మ గుడి వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి మెడలోని బంగారపు మంగళ సూత్రం గొలుసు లాక్కుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

వడాలిలో మరో ఘటన..

ముదినేపల్లి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును దుండగులు తెంచుకుని పారిపోయిన ఘటన శుక్రవారం రాత్రి వడాలిలో జరిగింది. గ్రామానికి చెందిన నక్కా సత్యవతి(65) కూరగాయలు కొనుక్కుని ఇంటికి వెళ్తుండగా వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఆగంతకులు ఆమె మెడలోని రెండున్నర కాసుల బంగారు గొలుసును తెంచుకుని పరారయ్యారు. కైకలూరు రూరల్ సీఐ రవి కుమార్, ముదినేపల్లి ఎస్‌ఐ వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు. పెయ్యేరు సమీపంలో కూడా మరో మహిళ మెడ నుంచి గొలుసు చోరీకి ప్రయత్నించినట్టు సమాచారం.



విద్యార్థినులతో ఏఎస్పీ సూర్యచంద్రరావు

శక్తి యాప్‌పై ఏఎస్పీ అవగాహన

ఏలూరు క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఎదురయ్యే సమస్యలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. ఎస్పీ కిశోర్ ఆదేశాల మేరకు శక్తియాప్ బృందం ఏలూరు సెయింట్ థెరిస్సా హైస్కూల్లో విద్యార్థినులకు శక్తియాప్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు భవిష్యత్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని విద్యను అభ్యసించాలన్నారు. శక్తి యాప్‌పై మహిళలు అవగాహన కల్పించుకుని తమ మొబైల్‌లో యాప్ డౌన్ లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్షణ పోలీస్ సహాయం కోసం 112కు కాల్ చేయాలని మహిళా హెల్ప్‌లైన 181(న్యాయసలహాలు) శక్తి యాప్ నెంబర్ 79934 85111కు కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చునన్నారు.

తల్లిని హతమార్చిన తనయుడికి జీవిత ఖైదు

ఏలూరు క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తల్లిని హతమార్చినట్టు కుమారుడిపై నేరం రుజువు కావడంతో అతడికి జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ ఏలూరులోని ఐదవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఆర్‌వీవీఎస్ మురళీకృష్ణ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2024 మే 1న ఏలూరు పడమర వీధి దొంగల మండపం వద్ద డొక్కు కృష్ణవేణికి ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పింఛన్ సొమ్ము వచ్చింది. కుమారుడు డొక్కు హరికృష్ణ (44)కి అతిగా మద్యం తాగే అలవాటు ఉంది. అతను కృష్ణవేణి వద్దకు వచ్చి పింఛన్ సొమ్ము ఇవ్వాలని అడిగాడు. ఇవ్వకపోవడంతో గొడవపడి తలపై కొట్టి జుట్టుపట్టుకుని ఈడ్చి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె అల్లుడైన పిలగల శ్రీనివాసరావు ఈ ఘటనపై ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎస్‌ఐ లక్ష్మణబాబు కేసు నమోదు చేసి నిందితుడైన హరికృష్ణను అరెస్టు చేశారు.ఈ కేసు ఏలూరులోని 5వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ సాగింది. నిందితుడు హరికృష్ణపై నేరం రుజువుకావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో నెల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆ తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చింతమనేని రమేష్ వాదించగా ప్రాసిక్యూషన్‌కు ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, ఏలూరు వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుబ్బారావు,కోర్టు హెడ్‌కానిస్టేబుల్ కెఎస్‌ఎన్ మూర్తి, కోర్టు మానిటరింగ్ సెల్ ఏఎస్‌ఐలు సిసిలి, రుక్మంధనరావు, పలువురు సహకరించారు.

క్యాన్సర్ వచ్చిందనే మనస్థాపంతో డ్రెయిన్‌లో దూకి గల్లంతు


డ్రెయిన్ వద్ద ఉన్న వృద్ధుడి బ్యాగు

భీమవరం క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధి కారణంగా మనస్థాపానికి గురైన ఒక వృద్ధుడు యనమదుర్రు డ్రెయిన్‌లోకి దూకి గల్లంతయ్యాడు. టూ టౌన్ స్టేషన్ రైటర్ భూషణం తెలిపిన వివరాల ప్రకారం భీమవరం మండలం కొత్తపూసలమర్రు గ్రామానికి చెందిన నడికుదుటి దేసింగురాజు(65) కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు.మూడ్రోజులక్రితం అతని కుమార్తె బస్వాని లక్ష్మీపార్వతి పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొచ్చింది. అక్కడ చికిత్స పొందుతున్నాడు. అయితే ఇంటికి వెళ్లి భోజనం తీసుకొస్తానని శుక్రవారం ఉదయం లక్ష్మీపార్వతి స్వగ్రామం వెళ్లింది. ఈ లోపుగా దేశింగ్ రాజు తన బ్యాగు, దుప్పటితో వచ్చి చిన్న వంతెనపై పెట్టి అక్కడ చెప్పులు వదిలిపెట్టి డ్రెయిన్‌లోకి దూకేశాడు. స్థానికుల ఇచ్చిన సమాచారంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న లక్ష్మీపార్వతి వంతెనపై వదిలిపెట్టిన వస్తువులు తన తండ్రివిగా గుర్తించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ తెలిపారు.

మహిళల స్నానాల గదుల్లోకి చూసిన ఆకతాయికి దేహశుద్ధి

» శ్రీవారి కల్యాణ కట్ట వద్ద ఘటన

» పోలీసులకు నిందితుడి అప్పగింత


నిందితుడిని తీసుకెళ్తున్న సెక్యూరిటీ సిబ్బంది

ద్వారకాతిరుమల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల శ్రీవారి కల్యాణ కట్ట(కేశఖండనశాల)లోని స్నానాల గదుల్లో మహిళా భక్తులు వస్త్రాలు మార్చుకుంటున్న సమయంలో వెంటిలేటర్ నుంచి తొంగి చూస్తున్న ఆకతాయిని దేవాలయ సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.ద్వారకాతిరుమల పోలీసులు ఆకతాయిపై కేసు నమోదు చేశారు. విజయనగరం జిల్లా తెర్ల మండలం పెరుమాళ్ల గ్రామానికి చెందిన మైలపల్లి పైడిరాజు కొద్ది రోజులుగా కేశఖండనశాల ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది అతనిపై నిఘా పెట్టారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం కేశఖండనశాల ప్రాంతంలో ఉన్న స్నానాల గదుల వెంటిలేటర్ నుంచి తొంగి చూస్తుండటాన్ని సెక్యూరిటీ గమనించారు. గత శనివారం కూడా పైడిరాజు ఇలా చూడటాన్ని మహిళా భక్తులు గమనించి భయాందోళనలతో అరచి ఫిర్యాదు చేశారు. దీంతో సెక్యూరిటీ పైడి రాజుపై నిఘ పెట్టారు. ఈక్రమంలో శుక్రవారం కల్యాణకట్ట వెనుక ప్రాంతానికి వచ్చిన పైడి రాజును ఓ క్షురకుడు గమనించి దేవస్థానం, సెక్యూరిటీ సిబ్బందికి తెలిపాడు. ఇదే సమయంలో అతను వెంటిలేటర్ నుంచి చూడటాన్ని గమనించిన సెక్యూరిటీ అతడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. అతడి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫొటోలు, వీడియోలు ఉన్నాయేమో అని పరిశీలించారు. తాను కేవలం చూస్తున్నానని ఫొటోలు, వీడియోలు తీయలేదని ఆకతాయి వారికి వివరించాడు. అతడి చేతులు కట్టి బైక్‌పై స్థానిక పోలీసులుకు అప్పగించారు. అనంతరం దేవాలయ అధికారులు ఆ వెంటిలేటర్‌లను పూడ్పించి వేశారు. దేవస్థానం సెక్యూరిటీ ఆఫీసర్ పైడేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని వృద్ధురాలి మృతి

భీమడోలు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని గాయపడిన వృద్ధురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ప్రమాదంలో వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన అంబరుపేట పంచాయతీ కొండ్రెడ్డి నగర్‌కు చెందిన గూడవల్లి సత్తెమ్మ(60) ఈనెల 30న కొండ్రెడ్డి నగర్ వద్ద రోడ్డు దాటుతోంది. అదే సమయంలో విజయవాడ వైపు వేగంగా వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. వృద్ధురాలిని ఆశ్రం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.



చింతకాయల బాబూరావు అంతిమ యాత్రలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు

అలుపెరగని యోధుడు బాబూరావు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

బాబూరావు పార్థివదేహం 'ఆశ్రం' కళాశాలకు అప్పగింత

తాడేపల్లిగూడెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): అలుపెరగని యోధుడు చింతకాయల బాబూరావు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చింతకాయల బాబూరావు అంతిమ యాత్ర శుక్రవారం జరిగింది. తొలుత బాబూరావు భౌతిక కాయానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. బాబూరావు మరణం సీపీఎంకు తీరని లోటన్నారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో కార్మిక ఉద్యమాన్ని బలపరచడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. ఒక సామాన్య కార్మికుడుగా జీవితాన్ని ప్రారంభించి కార్మిక నాయకుడిగాను, సీపీఎం జిల్లా కార్యదర్శిగాను, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, అనేక హోదాల్లో పనిచేసి పార్టీకి వన్నె తెచ్చారని కొనియాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ నాయకులు వై.వెంకటేశ్వరరావు, జయరామ్, దడాల సుబ్బారావు, మంతెన సీతారాం, కె. ప్రభాకరరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజారామోహన్‌రాయ్, సిరపరపు రంగారావు, జవ్వాది శ్రీను అనుబంధ సంఘాల ప్రతినిధులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. బాబూరావు పార్థివ దేహాన్ని ఏలూరు ఆశ్రం కళాశాలకు అందజేశారు.


డీఈవోతో సమీక్షిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

టెన్త్ ఉత్తీర్ణతా శాతం పెంచాలి

ఏలూరు సిటీ, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పశ్చిమగోదావరి జిల్లా విద్యా శాఖాధికారి నారాయణతో ఉమ్మడి పశ్చిమ జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ శుక్రవారం జడ్పీ కార్యాలయంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ గత ఏడాది 16గా ఉన్న ఉత్తీర్ణతా శాతాన్ని గణనీయంగా పెంచేందుకు నాణ్యమైన బోధన, పునశ్చరణ తరగతులు, తల్లిదండ్రుల సమావేశాలు వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ ఏడాది 9, 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. విద్యార్థుల కోసం రూపొందించిన విజయ కేతనం పుస్తకాలను ముందుగానే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రోజు పరీక్షలు, సమయపాలన వంటి అంశాలను పాఠశాలల్లో ప్రోత్సహించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల అభివృద్ధికి కీలకమని, క్రీడా సామగ్రి పంపిణీపై చర్చించారు. డీఈవో మాట్లాడుతూ ఈ సమీక్షలో జడ్పీ ఛైర్‌పర్సన్ పేర్కొన్న అంశాలను అమలు చేస్తామన్నారు.

పాము కాటుకు మహిళ మృతి

ఏలూరు క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఇంటి వద్ద చిల్లర కొట్టు నిర్వహిస్తున్న ఒక మహిళను రాత్రి వేళ పాము కాటు వేయడంతో వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కలిదిండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సిద్దబత్తుల విజయ(32) తనభర్త పిల్లలతో జీవిస్తోంది.ఇంటి వద్దనే చిల్లర దుకాణాన్ని నిర్వహిస్తోంది. గురువారం రాత్రి చిల్లర దుకాణంలోని ఫ్రిజ్ పక్కన దాగిన పాము కాలుపై కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏలూరు ప్రభుత్వాసుత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది.మృత దేహనికి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కలిదిండి హెడ్ కానిస్టేబుల్ రఘుబాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్టు

ఏలూరు క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఏలూరు ఆర్‌ఆర్‌పేటలో ఒక బడ్డీకొట్టు వద్ద పేకాడుతున్నట్టు అందిన సమాచారంతో టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో దాడి చేశారు. శుక్రవారం నిర్వహించిన దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి 24 వేల 450 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భార్యతో గొడవపడి ఒకరి ఆత్మహత్య

కొయ్యలగూడెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో భార్యతో గొడవ పడి మనస్థాపం చెంది ఒకరు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని వేదాంతపురంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన మాజేటిరాజు (38) మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి ఎస్.ఐ. చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు మృతుడు గత కొంత కాలం నుంచి మద్యం తాగడంతో పిల్లల పరిస్థితి ఏమిటని భార్య నిలదీసింది. దీంతో రాజు శుక్రవారం ఉదయం కలుపు మందు తాగాడు. దీంతో విషయం తెలుసుకున్న భార్య భర్తను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. చంద్రశేఖర్ తెలిపారు.

సౌభాగ్యలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు



ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):కార్తీక మాసం నేపథ్యంలో సత్రంపాడులోని స్వయంభూ సౌభాగ్యలక్ష్మీదేవికి ఆలయ అర్చకులు ఊటుకూరి నాగేశ్వరశర్మ ప్రత్యేక అలంకారంతో పూజలు నిర్వహించారు. ఆలయ యాజ్ఞిక బ్రహ్మ ఆయాచితుల హరిచరణ్ శర్మ మహిళలతో కుంకుమార్చన జరిపించారు. ఆలయ ఛైర్మన్ కడవకొల్లు వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కె.జి.ఎస్.వి.గోపాలకృష్ణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సేవలందించారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా దుర్గా పార్వతి బాధ్యతల స్వీకరణ

చింతలపూడి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా చీదరాల దుర్గాపార్వతి శుక్రవారం పద వీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం త్వరలో ప్రకటిస్తామని, మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రై తులకు అందుబాటులో ఉంటామన్నారు. మండల జనసేన అధ్యక్షులు చీదరాల మధుబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టండి

» మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్ల ఆవేదన

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. పలువురు కౌన్సిలర్లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. నాల్గవ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ తన వార్డులోని ప్రధాన డ్రెయిన్ నిర్మించాలని కోరారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ ముప్పాని రమణ మాట్లాడుతూ తాను కౌన్సిలర్‌గా గెలిచిన ఈ ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని కూడా తన వార్డులో చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 24వ వార్డు కౌన్సిలర్ దొంతు మాధవరావు తమ వార్డులో జరిగిన అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేయించాలని కోరారు. 6,7,8 వార్డులకు హైస్కూల్ ట్యాంకు నుంచి మంచినీరు వచ్చేలా చూడాలని, ఎస్సీ పేటలోని శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ఆ వార్డుల కౌన్సిలర్లు నేకూరి కిషోర్, దిరిసిపాము ధనలక్ష్మి కోరారు. కమిషనర్ కె.వి.రమణ, టీపీవో ఆజాద్ చంద్రశేఖర్, ఏఈ రాజేశ్ పాల్గొన్నారు.

ఇఫ్టూ సభలకు 200 క్వింటాళ్ల బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న నాయకులు

ఏలూరు రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): స్థానిక సీతా రామ భర్తీయా కల్యాణ మండపంలో శనివారం నుంచి నాలుగు రోజులపాటు ఇఫ్టూ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం ఏపీ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసరావు నేతృత్వంలో భోజన సదుపాయాలకు సంబంధించి 200 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. లింగమల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ 4వ తేదీ వరకు జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు, యు.వెంకటేశ్వరరావు, వెలుగు ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, అధ్యక్షులు మంత్రి ప్రగడ శ్రీనివాసరావు, బి.వెంకటరావు, హేలాపురి ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బత్తిన శ్రీనివాస రావు, గౌరవ సలహాదారులు మైచర్ల శంకర్రావు, ఉమాసాయి, పెట్లా సాయి, వి.నాగేశ్వరరావు, మంగర రమేష్, పోసిన జగదీష్, ఎండీ సలీం పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం ప్రారంభం

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యా వికాస్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర శుక్రవారం ప్రారంభించారు. డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శనివారం ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శేషు కుమార్, ప్రతినిధులు అట్లూరి సురేష్, మద్దిపాటి నాగేశ్వరరావు, పంతగాని వెంకన్న, కె.పండు, కె.వీరభద్రరావు, బి.మురళీ పాల్గొన్నారు.

పవర్‌పేట విశ్వేశ్వరస్వామి ఆలయంలో మేయర్ పూజలు

ఏలూరుటూటౌన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పవర్‌పేటలోని శ్రీకాశీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయంలో నగర మేయర్ నూర్జహాన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా 20 ఏళ్లుగా మేయర్ దంపతులు లక్ష బిల్వార్చన, కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషంగా ఉండాలని స్వామిని వేడుకున్నారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ గంటా బాబ్జీ, అర్చకులు కే.రవికుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్యం పనులు పరిశీలించిన జడ్పీ సీఈవో శ్రీహరి



లింగపాలెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనానికి ప్రాధాన్యతనివ్వాలని అధికారులు శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రజలకు అవగాహన కల్పించాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి అన్నారు. మండలంలోని ధర్మాజీగూడెం పంచాయతీ కార్యాలయాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కె.వాణి, డిప్యూటీ ఎంపీడీవో ఎ.సుందరి, పంచాయతీ కార్యదర్శులు సుగుణరాజు, స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

తుఫాన్ నష్టాలపై నిబంధనలు సరికాదు : రైతు సంఘం

దెందులూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తుఫాన్ నష్టాలను నమోదు చేస్తే ఆ భూమికి సంబంధించి వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయదనే నిబంధనలు రూపొందించడం అన్యాయమని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం దెందులూరు మండలం కొవ్వలి, పోతునూరు, దోసపాడు గ్రామాల్లో పంట న ష్టాలను రైతు సంఘ నాయకులు పరిశీలించారు. నిబంధనలు పెట్టి రైతులు, కౌలుదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రైతు సంఘం నాయకులు కట్టా కృష్ణ మాట్లాడుతూ దేవాలయ భూములకు ముందే కౌలు చెల్లించామని, తుఫాన్ నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

కానిస్టేబుల్ చిన్నయ్య సేవలు అభినందనీయం



ఏలూరు క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి ప్రజా జీవితానికి అంకితమైన కానిస్టేబుల్ పి.చిన్నయ్య సేవలు అభినందనీయమని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న చిన్నయ్య పదవీ విరమణ సందర్భంగా చిన్నయ్య దంపతులను దుశ్శాలువాతో సత్కరించారు. ఆర్ఎస్ఐ భాస్కరరావు, పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చేస్తాం..చూస్తాం..!

(5వ పేజీ తరువాయి)

అధికారులు నిమగ్నమ య్యారే తప్ప పెండింగులో ఉన్న నిర్వాసితు లకు సంబంధించి చర్యలు తీసుకోకపోవడంతో నిర్వాసితుల్లో ఆందోళన నెలకొంది.

నిర్వాసితులకు నేడు పరిహారం చెక్కులు అందజేత : కలెక్టర్

ఏలూరు : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహార నిధులు చెక్కులను వేలేరుపాడులో శనివారం జరిగే కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అందజేయనున్నట్టు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులతో కలెక్టరేట్ నుంచి ఆమె శుక్రవారం సమీక్షించారు.

మధ్యాహ్న భోజన పథకం బియ్యం పక్కదారి..?

(5వ పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకున్నదీ, లేనిదీ తెలియరాలేదు. చిక్కీలు, కోడిగుడ్లు సరఫరా, వినియోగం, స్టాకు లెక్కల్లో తేడాలున్నట్టు చెబుతున్నారు. ఇవే రకమైన ఆరోపణలు, ఫిర్యాదులపై హెచ్‌ఎం ఇటీవల ఒకసారి సస్పెండ్ కాగా, శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇక్కడి స్కూలుకు బదిలీ చేసినట్టు సమాచారం. ఒకే ప్రాంగణంలో హైస్కూలు, జూనియర్ కళాశాల ఉన్నందున రెండింటిలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత పాఠశాలలో భోజన పథకాన్ని అమలుచేస్తున్న ఎండీఎం ఏజన్సీతోనే ఆహార పదార్థాలు తయారు చేయిస్తున్నారు. తనిఖీలను హైస్కూలులో పూర్తి చేసిన తర్వాత, జూనియర్ కళాశాలకు సంబంధించి స్టాక్ రికార్డుల పరిశీలన చేస్తేనే స్పష్టత వస్తుందని విద్యాశాఖవర్గాలు వెల్లడించాయి. శుక్రవారం సాయంత్రం వరకు తనిఖీలు కొనసాగించిన అధికారులు శనివారం కొనసాగిస్తామని, నివేదికను డీఈవోకు అందజేస్తామని ప్రకటించారు.



పేరంపేట రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్



పరింపూడిలో వరి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



కె.కోటలో సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

రైతులను ఆదుకుంటాం

» ఎవ్వరూ అధైర్యపడొద్దన్న ఎమ్మెల్యేలు
» నిడమర్రు మండలంలో కలెక్టర్ పర్యటన
» పలువురికి నిత్యావసరాల పంపిణీ

నిడమర్రు అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. నాచుగుంట, కాగుపాడు గ్రామాల మధ్య పొలాలను, ఉంగుటూరు, రావులపర్రు పొలాలను, నారాయణపురం మురుగుకోడు వంతెన వద్ద మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలాలను కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపోయిన వారిలో ఎక్కువ మంది కౌలు రైతులున్నారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దెబ్బతిన్న పొలాల వివరాలు రెండ్రోజుల్లో నమోదు చేసేలా చర్యలు తీసుకొంటామన్నారు. బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీరాణి, ఆర్డీవో అంబరీష్ పాల్గొన్నారు.

పేరంపేటలో పర్యటించిన ఎమ్మెల్యే రోషన్

జంగారెడ్డిగూడెం రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పేరంపేటలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. టీడీపీ నాయకులు దాసరి శ్యామ్ చంద్రశేషు, కొండ్రెడ్డి కిషోర్, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, గోలి రామకృష్ణారెడ్డి, పంపన పాపయ్య, ఇంద్రాణి పద్మ పాల్గొన్నారు.

పరింపూడిలో పర్యటించిన చిర్రి

కొయ్యలగూడెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తుఫాన్‌లో పంట నష్టపోయిన రైతులందర్నీ ఆదుకుంటామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఈ మేరకు మండలంలోని పరింపూడి గ్రామంలో దెబ్బతిన్న వరిపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 820 ఎకరాల్లో వరిపంట నేలమట్టమైందని మరో 20ఎకరాల్లో మినుముల పంట దెబ్బతిందని అన్నారు. హెచ్‌పీ గొడౌన్ ఏరియాలో డ్రైన్, కరెంటు లైన్ల సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట ఏడీఏ బుజ్జిబాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కిరణ్, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు రవి, టీడీపీ మండలాధ్యక్షుడు పారేపల్లి నరేశ్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాలకు సాయం..

టి.నర్సాపురం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాసం పొందిన 29 మత్స్యకార కుటుంబాలకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం నిత్యావసరాలు అందజేశారు. తహసీల్దార్ సాయిబాబా, కూటమి నాయకులు అడపా నాగరాజు, గండబోయిన శ్రీను, కంపసాటి రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సంచార జాతులకు సరుకుల అందజేత

కామవరపుకోట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తుఫాన్ నేపథ్యంలో వీరభద్ర స్వామి ఆలయం వద్ద తాత్కాలిక టెంట్‌లు వేసుకుని నివసిస్తున్న తొమ్మిది సంచార కుటుంబాలకు శుక్రవారం సరుకులు అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గెడ్డం ఎలీషా, వీఆర్వోలు ఎస్.కె.మహబూబ్ సాహెబ్, బి.రమేష్‌లు అందజేశారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న ఎస్పీ కిశోర్



నివాళులర్పిస్తున్న విక్రమ కిశోర్, నేతలు



బుట్టాయగూడెంలో నివాళులర్పిస్తున్న నాయకులు

యువతకు పటేల్ స్ఫూర్తి ప్రదాత

జిల్లా వ్యాప్తంగా రన్‌ఫర్ యూనిటీ ర్యాలీ

ఏలూరు క్రైం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ కేపీఎస్ కిశోర్, అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావులు నివాళులర్పించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి రన్‌ఫర్ యూనిటీ ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగించి ఫైర్ స్టేషన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఎస్పీ కిశోర్ మాట్లాడుతూ ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ దూరదృష్టిని, దేశభక్తిని, సేవలను యువతరానికి తెలియజేసి వారిలో స్ఫూర్తిని నింపారని ఆయన సేవలందరికీ ఆదర్శనీయమన్నారు.అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చిన విద్యార్థినులకు బహుమతులను అందించారు.

● ఏలూరు రూరల్:దొండపాడులో ఉన్న పరివర్తన్ బధిరుల పాఠశాలలో ఉమా ఎడ్యుకేషన్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సంస్థ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో అత్యంత క్లిష్టమైన సమయంలో పటేల్ ప్రదర్శించిన అసాధారణమైన దార్శనికత, దేశభక్తి ధృఢ సంకల్పాన్ని నేటితరం ఆచరించాలన్నారు. తొలుత వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

● చింతలపూడి: దేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతీక అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ ప్రారంభించారు. రన్ ఫర్ యూనిటీ పేరుతో మినీ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. మినీ బస్టాండ్ నుంచి ఫైర్‌స్టేషన్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో విద్యార్థులు, అధికారులు నినాదాలు చేశారు. ఎస్ఐ సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

● కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయబాబు సూచనతో శుక్రవారం కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎం.మల్లేశ్వరరావు, అధ్యాపకులు దారావతు మల్లేష్, ఎం.ఉషారాణి, కె.ఇందిరాకుమారి, బి.రాజు, పి.ఏడుకొండలు, ఎం.విజయకృష్ణ, కల్పన, కుమార్, రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఏలూరు అర్బన్: భారతదేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగింది. భారతదేశాన్ని ఐక్యం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకపాత్ర పోషించారని కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

● భీమడోలు: సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని పలువురు వక్తలు అన్నారు. పటేల్ జయంతిని పాతూరు ప్రాథమిక పాఠశాల, అలాగే భీమడోలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాతూరులో విద్యార్థులు పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు సుధాకర్ పటేల్ జీవిత చరిత్రను వివరించారు. భీమడోలు సంతమార్కెట్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు యర్రంశెట్టి ఏడుకొండలు పటేల్‌కు నివాళులర్పించారు.

● బుట్టాయగూడెం: ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని శుక్రవారం మెట్టగూడెంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, నాయకులు పులపర్తి స్వరాజ్యలక్ష్మీ, కోసూరి నరేష్ పాల్గొన్నారు.

●ఏలూరు: భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం యువతకు, అన్నివర్గాల ప్రజలకు ఆదర్శనీయమని జిల్లా బీజేపీ అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిశోర్ అన్నారు. అశోక్‌నగర్‌లోని జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద శుక్రవారం పటేల్ 150 జయంతిని నిర్వహించగా జిల్లా కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కట్నేని కృష్ణప్రసాద్, జిల్లా మీడియా కన్వీనర్ బి.నారాయణరావు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో జేజేలు పలుకుతున్న నాయకులు



జీలుగుమిల్లిలో రన్‌ఫర్ యూత్ నిర్వహిస్తున్న ఎస్.ఐ.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కార్మికవర్గాల సంక్షేమానికి ఏఐటీయూసీ చేసిన కృషి మరువలేనిదని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంచె వసంతరావు జెండా ఆవిష్కరించారు. సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు, రంగనాయకులు, చందా త్రిమూర్తులు, తాళ్లూరి నాగరాజు పాల్గొన్నారు.


● కుక్కునూరు: కుక్కునూరు మండలంలో పలు చోట్ల ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుక్కునూరు, సీతారామనగరంలో జెండా ఆవిష్కరించారు. మండల కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య వరకా శ్యామలా, కూరాకుల బాబూరావు, మడిపల్లి రమణయ్య, దుక్కిపాటి మహేశ్, వేల్పూల మహేశ్, మాచర్ల శ్రీను పాల్గొన్నారు.

● చింతలపూడి: నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం వద్ద కార్మిక జెండాను ఎస్.కె. కాలేషా ఆవిష్కరించారు. వెంకటేశ్వరరావు, అప్పారావు, బి.రాంప్రసాద్, రమేశ్ ప్రసాద్ ఉన్నారు.

● ఏలూరు కార్పొరేషన్: కార్మికులకు అనేక రాయితీలు కల్పించిన ఏఐటీయూసీ సంస్థ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద, నగరంలోని పలు ప్రాంతాల్లో సీపీఐ నాయకులు, ఎఐటీయూసీ నాయకులు సంయుక్తంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు డేగా ప్రభాకర్, మన్నవ కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావు, రెడ్డి శ్రీనివాస డాంగే, పి.కిశోర్, ఉప్పులూరి హేమశంకర్ పాల్గొన్నారు.

● జీలుగుమిల్లి: సర్దార్ వల్లబాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని జీలుగుమిల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూత్ నిర్వహించారు. దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి ఐక్యతకు గుర్తుగా ఎస్.ఐ. వి.క్రాంతి కుమార్ రన్‌ఫర్ యూత్ నిర్వహించారు.

ఘనంగా అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ



పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ధర్మకర్త అరుణ కుమారి, విగ్రహ దాత రత్నాజీ దంపతులు

ద్వారకాతిరుమల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమలలోని ఆశ్రమం వీధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీఅభయగణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ ఆలయాన్ని గ్రామానికి చెందిన మహిళ మనుబోలు ముత్యాల అరుణ నిర్మించగా ఇమ్మడి రత్నాజీ దంపతులు విగ్రహాన్ని అందజేశారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహ వచనం, పంచగవ్య ఆరాధన, యంత్ర విగ్రహ మర్దనలను రుత్వికులు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హోమం, లక్ష్మీగణపతి, వాస్తుహోమాలు, మూల మంత్ర, నవగ్రహ హోమం ఘనంగా జరిపారు. సుముహూర్త సమయంలో యంత్ర విగ్రహ స్థాపన, పూర్ణాహుతి, కళాన్యాసం, కుంభదృష్టి గోదర్శనం, వేదాశీర్వచనం జరిగింది. విగ్రహ ప్రతిష్ఠ సమయం లో ధర్మకర్త అరుణ, విగ్రహదాత రత్నాజీ దంపతులు పట్టు వస్త్రాలు అందజేశారు. ప్రతిష్ఠ తర్వాత దాదాపు 4వేల మందికి అన్నదానం నిర్వహించారు.

రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చోడే

ఏలూరు టూ టౌన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):ఏపీ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఆర్‌డీసీ) డైరెక్టర్‌గా టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం ఎన్నికయ్యారు. ఈ పదవిలో వెంకటరత్నం రెండేళ్లపాటు సేవలందిస్తారు. పార్టీకి, ప్రభుత్వానికి చేసిన సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వ ఈ పదవికి ఎంపిక చేసింది. తనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు ఈ పదవి మంచి అవకాశమని చోడే వెంకటరత్నం అన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

8, 9 తేదీల్లో జయహో జాతీయ సమ్మేళనం

ఏలూరు రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):జై భారత్ మూమెంట్ ఆధ్వర్యంలో జయహో 3వ జాతీయ సమ్మేళనం 8,9 తేదీల్లో హైదరాబాద్, ఎల్బీనగర్‌లోని జైభారత్ కేంద్ర కార్యాలయం ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ భవన్ దగ్గర నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జైభారత్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖాదిజ్ఞాసి రాజమణి, ఖాదిజ్ఞాసి రవీంద్రనాథ్, నేతల రమేశ్ బాబు, మొండెం సంతోష్‌కుమార్, దాడి గంగాధరరావు, గుదే రాంబాబు, కనికెళ్ళ మురళీకృష్ణ, కర్రే అంబేడ్కర్, కర్లికోటి దిలీప్, రాగోలు సురేశ్,షేక్ హుస్సేన్, పులి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్వాంటం కంప్యూటర్ రంగంలో అద్భుత అవకాశాలు

ఏలూరు అర్బన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కెరీర్ గైడెన్స్ అనే అంశంపై శుక్రవారం ఏలూరు సీఆర్ఆర్ పీజీ కళాశాలలో అతిథి ఉపన్యాసం జరిగింది. ఇస్రో సైంటిస్టు డాక్టర్ జాన్‌కుమార్ మాట్లాడుతూ ఎంఎస్సీ ఫిజిక్స్ విద్యార్థతలకు అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. కంప్యూటర్ రంగంలో నూతనంగా క్వాంటం కంప్యూటరింగ్ ఆవిష్కరణతో ఫిజిక్స్ విద్యార్థులకు డిమాండ్ ఉందన్నారు. సైన్స్ ఆవిష్కరణల్లో భారత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఫిజిక్స్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. కరస్పాండెంట్లు డాక్టర్ విష్ణుమోహన్, కానాల శ్రీనివాసరావు, రామరాజు, యలమర్తి బాబు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి భరోసా పట్ల హర్షం

చింతలపూడి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిడపర్తి ముత్తారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రతీ రైతును ఆదుకుంటామని భరోసా ఇవ్వడం అభినందనీయమన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహించొద్దు

భీమడోలు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): భీమడోలు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎటువంటి బెల్ట్ షాపులు నిర్వహించినా, మద్యం దుకాణదారులు సమయ పాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని సీఐ ఎస్.కల్యాణి హెచ్చరించారు. మద్యం అక్రమంగా నిల్వ చేసినా అనుమతులు లేకుండా క్రయ విక్రయాలు నిర్వహించినా కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం దుకాణాల్లో సురక్ష యాప్‌ను వినియోగించాలని వ్యాపారులకు సూచించారు. మద్యం ఎంఆర్పీకే విక్రయించాలని హెచ్చరించారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

పెదపాడు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): వట్లూరులోని సర్‌సీఆర్‌రెడ్డి మహిళా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ సెల్ ఇన్ అసోసియేషన్ విత్ ఐక్యూఏసీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.సైబర్ పోలీస్ స్టేషన్ సీఐ దాసు, ఎస్.ఐ. వల్లీ పద్మలు పాల్గొని కొత్తగా వచ్చిన విద్యార్థినులకు ర్యాంగింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సైబర్ నేరాలు, ర్యాగింగ్ చట్టాలపై అవగాహన ఉండాలని, పోక్సో చట్టం, మహిళల భద్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. వంకినేని భానుప్రకాష్, ప్రిన్సిపాల్ సరళ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రామ్‌కుమార్



లింగపాలెం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా లింగపాలెం మండలానికి చెందిన తరుణ్ రామ్ కుమార్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా చింతలపూడి మర్చంట్ చాంబర్ ప్రెసిడెంట్ జల్లు శేషగిరిరావు, లింగపాలెం మండల ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్ మాడా రమేశ్, చిట్లూరి కాశీ పలువురు ప్రముఖులు రామ్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి అభినం దించారు. ప్రముఖ సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ ఆయనకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

సమాచారం..

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దెందులూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): దేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీసీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో 1981-82 సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహిస్తున్నట్టు పూర్వ విద్యార్థి, మాజీ ఆంధ్రా యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ నారాయణస్వామి అన్నారు. గోపన్నపాలెంలో 45 ఏళ్ల క్రితం వ్యాయామ కాలేజీలో చదివిన 70 మంది విద్యార్థులు 1వ తేదీన శనివారం గోపన్నపాలెం వ్యాయామ కాలేజీలో కలవడం జరుగుతుందన్నారు. డాక్టర్ జె.ప్రభాకర్, జి.కుసుమకుమారి, ఇ.బ్రహ్మం, కె.పురుషోత్తం పూర్వ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

టి.నర్సాపురం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని జంగారెడ్డిగూడెం డివిజనల్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం తెలిపారు. టి.నర్సాపురం, మక్కినవారిగూడెం, సబ్‌స్టేషన్ల పరిధిలో లైన్ల వెంబడి చెట్ల తొలగింపు, మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఏలూరు శాంతినగర్ సెక్షన్ పరిధిలో

ఏలూరు రూరల్: ఏలూరు శాంతినగర్ సెక్షన్ పరిధిలో 33 కె.వి.సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న శనివారపుపేట, దొండపాడు ప్రాంతాల్లో విద్యుత్ లైన్‌లలో చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆ శాఖ అధికారి కేఎం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తణుకులో రేపు ధ్యాన శిబిరం

తణుకు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా డిగ్రీ కళాశాలలో నవంబరు 2వ తేదీ ఆదివారం ఉదయం పది నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఒక రోజు విపశ్యన ధ్యాన శిబిరం నిర్వహించనున్నారు. శిబిరంలో పాల్గొనే వారు పది రోజుల విపశ్యన ధ్యానం కోర్సు పూర్తి చేసి ఉండాలి. ఏడు రోజులు టీనేజర్ కోర్సు చేసిన బాల బాలికలు ఈ శిబిరంలో పాల్గొనేందుకు అర్హులే. వివరాలకు 98489 88944, 94400 41012 నెంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

నేడు పెన్షన్లు పంపిణీ చేయనున్న మంత్రి పార్థసారథి

చాట్రాయి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): నరసింహారావుపాలెంలో శనివారం ఉదయం 9 గంటలకు మంత్రి కొలుసు పార్థసారథి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం సీసీ రోడ్లకు శంకుస్థాపన, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ, నూతనంగా ఎన్నికైన మండల అనుబంధ కమిటీల సభ్యుల సమావేశం జరుగుతుందని, కూటమి శ్రేణులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆగిరిపల్లి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, ధ్వజపట ప్రతిష్ఠ, హోమం నిర్వహించారు. ఉభయ దాతలుగా నూజివీడు వాస్తవ్యులైన ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

కలెక్టర్ చెబితేనే పనులు చేస్తారా..?

అధికారుల తీరుపై వైస్ చైర్మన్ పగడాల ఆగ్రహం
వాడీవేడిగా నూజివీడు కౌన్సిల్ సమావేశం



సమస్యలపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు.. (ఇన్‌సెట్) చైర్‌పర్సన్ త్రివేణిదుర్గ

నూజివీడు టౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్, సబ్ కలెక్టర్ చెప్తేనే చేస్తారా? అంటూ నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణిదుర్గ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల మాట్లాడుతూ కలెక్టర్ చెప్పగానే పారిశుధ్య నిర్వహణకు ఉరుకులు, పరుగులు పెడుతున్న అధికారులు తాను చెప్తే మాత్రం కనీసం స్పందించటం లేదని ధ్వజమెత్తారు. కలెక్టర్ చెబితేనే పనులు అవుతాయంటే మున్సిపల్ సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికే తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోమని అక్కడే వేడుకుంటామన్నారు. నూజివీడు పట్టణంలోని 32 వార్డుల్లో 16 మంది టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు, శానిటరీ కార్యదర్శులు, పనిచేస్తున్నారని అయితే ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయన్నారు. నూజివీడు పట్టణంలో ప్రధాన రహదారుల మరమ్మతులు కనీసం పది రోజులు కూడా నిలువలేదని, నాసిరకంగా ప్యాచ్‌వర్క్‌లు వేశారని ఆర్అండ్‌బీకి తిరిగి లేఖ పెట్టి రహదారుల మరమ్మతును మున్సిపల్ అధికారులు చేపట్టాలన్నారు. పట్టణంలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చినా ఇంజనీరింగ్, పారిశుధ్య శాఖలు కనీసం స్పందించలేదన్నారు. ఇలా అయితే ధర్నాలు తప్పవన్నారు.

కోతుల సమస్యలు పరిష్కరించండి...

నూజివీడు పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని కోతులను పట్టి అటవీ ప్రాంతాల్లో వదలాలని చెబుతున్నా అధికారుల్లో మార్పు రావడం లేదని నూజివీడు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మహోన్నతం



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కామినేని, డీఎస్పీ శ్రావణకుమార్

కైకలూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అనేకమంది పోలీసులు తమ ప్రాణాల ను కోల్పోతున్నా రని, వారి త్యాగం మహోన్నతమని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కైకలూరులో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడుతూ వందలాది మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. 125 మంది యువత రక్తదానం చేయగా వారిలో 30 మంది కైకలూరు టౌన్, రూరల్ సర్కిల్ కార్యాలయాల పోలీసుస్టేషన్ పరిధిలో సిబ్బంది, నియోజకవర్గంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువత, ఆటోడ్రైవర్లు ఉన్నారు. రక్తదానం చేసినవారికి పండ్లను పైడిమర్రి రాధాకృష్ణ, మజ్జిగను మానవతా ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. వీకే చారిటబుల్ ట్రస్ట్ లైఫ్‌షేర్ బ్లడ్‌బ్యాంక్, కైకలూరు ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐలు ఏవీఎస్ రామకృష్ణ, వి. రవికుమార్, ఎస్సైలు, సీనియర్ న్యాయవాది గురజాడ ఉదయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నూజివీడు టౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పరిష్కరించదగ్గ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 15వ అదనపు జిల్లా జడ్జి ఏ.నాగశైలజ అన్నారు. డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్సైజ్, చెక్‌బౌన్స్, మోటారు యాక్సిడెంట్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని వివరించారు.

పంట నష్టాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు



ముదినేపల్లి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ వల్ల ముదినేపల్లి మండలం చిగురుకోట, పెద కామనపూడి, చినకామనపూడి గ్రామాల్లో దెబ్బతిన్న సార్వా వరి పైరును టీడీపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. కైకలూరు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చలసాని జగన్మోహనరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి పోసిన పాండురంగారావు తదితరులు పంట నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

దీక్షాధారులకు ప్రతిరోజూ భిక్ష వితరణ



ముసునూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): గోపవరంలో అయ్యప్ప, భవానీ దీక్షాధారులకు టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి గణేష్ నిత్య భిక్ష అందిస్తున్నారు. శుక్రవారం 11వ రోజు సుమారు 150 మందికి భిక్షను అందించారు. అలాగే రాత్రి పూట అల్పాహారాన్ని సైతం అందిస్తున్నారు. 41 రోజులు పాటు మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారాన్ని దీక్షాపరులకు అందించనున్నట్లు గణేష్ తెలిపారు. ఒక వైపు గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, మరోకవైపు దీక్షాపరులకు నిత్య భిక్ష, అల్పాహారం అందిస్తున్న గణేష్‌ను స్థానికులు అభినందిస్తున్నారు.

రాచపట్నంలో చెత్త తొలగింపు

కైకలూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కైకలూరు మండలం రాచపట్నంలో శుక్రవారం రహదారుల వెంబడి ఉన్న చెత్త తొలగింపు పనులను ఎక్స్‌కవేటర్లతో నిర్వహించారు. సర్పంచ్ అల్లూరి మంగారావు, పంచాయతీ కార్యదర్శి తట్టికోళ్ళ శ్రీవిద్య ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	



వైవీఎన్నార్‌లో పటేల్‌కు నివాళులు

యువత ఐక్యతాభావాల్ని పెంపొందించాలి

సర్దార్ జయంతి వేడుకల్లో వక్తలు ఘనంగా నివాళి పలుచోట్ల ఐక్యతా రన్

కైకలూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఉద్యమంలో వల్లభాయ్‌పటేల్ పోరాటం మహోన్నతమని వైస్ ప్రిన్సిపాల్ అడపా కేదారి అన్నారు. పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు బి. వేదాంతం, జి. వీర్రాజు, నున్న శ్రీనివాసరావు, ఎం. విజయకుమార్ పాల్గొన్నారు.

నూజివీడు: ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా నూజివీడు పట్టణంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు పట్టణ సీఐ సత్యశ్రీనివాస్, ఎస్సై నాగేశ్వరరావు, రూరల్ ఎస్సై జ్యోతిబసు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా, జాతీయ ఐక్యతా భావాలను పెం పొందించే లక్ష్యంతో యువత ముందుకు సాగాలని టౌన్ సీఐ సత్యశ్రీనివాస్ అన్నారు. ఆగిరిపల్లి, ముసునూరు ఎస్సైలు శుభశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముసునూరు బీజేపీ కార్యాలయంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల రాంబాబు, మండల అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ పటేల్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆముదాల క్రాంతి కుమార్, కార్యదర్శి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ముదినేపల్లి మండలం పెయ్యేరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు చేయూత ఫౌండేషన్ తరఫున సంస్థ వ్యవస్థాపకుడు, పాఠశాల హెచ్ఎం బేతాళ రాజేంద్ర ప్రసాద్ బహుమతులతో పాటు పాఠశాల విద్యార్థులందరికీ పాఠ్యాంశాల కిట్లు అందజేశారు.

నూజివీడు టౌన్: దేశాన్ని ఏకతాటిపై నిలుపుతూ అభివృద్ధి పథంలో నడిపేందుకు బావిభారత పౌరులు కృషి చేయాలని, అదే పటేల్‌కు నిజమైన నివాళి అని నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్ అన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ నుంచి ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో వాక్‌ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా నూజివీడు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీ ఏవో బి.లక్ష్మణరావు, పీఆర్వో సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు పి.విలక్ష్మణరావు, ఎం.సత్యదేవ్, సునీల్ భగత్ తదితరులు పాల్గొన్నారు.



రన్ ఫర్ యూనిటీలో నూజివీడు పట్టణ సీఐ, అధికారులు



సమైక్యతా ర్యాలీ నిర్వహిస్తున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

చేస్తాం..చూస్తాం..!

(5వ పేజీ తరువాయి)

అధికారులు నిమగ్నమ య్యారే తప్ప పెండింగులో ఉన్న నిర్వాసితు లకు సంబంధించి చర్యలు తీసుకోకపోవడంతో నిర్వాసితుల్లో ఆందోళన నెలకొంది.

నేడు నిర్వాసితులకు పరిహారం చెక్కులు: కలెక్టర్

ఏలూరు,అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహార నిధులు చెక్కులను వేలేరుపాడులో శనివారం జరిగే కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అందజేయనున్నట్టు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో కలెక్టరేట్ నుంచి ఆమె శుక్రవారం సమీక్షించారు.

మధ్యాహ్న భోజన పథకం బియ్యం పక్కదారి..?

(5వ పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకున్నదీ, లేనిదీ తెలియరాలేదు. చిక్కీలు, కోడిగుడ్లు సరఫరా, వినియోగం, స్టాకు లెక్కల్లో తేడాలున్నట్టు చెబుతున్నారు. ఇవే రకమైన ఆరోపణలు, ఫిర్యాదులపై హెచ్ఎం ఇటీవల ఒకసారి సస్పెండ్ కాగా, శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇక్కడి స్కూలుకు బదిలీ చేసినట్టు సమాచారం. ఒకే ప్రాంగణంలో హైస్కూలు, జూనియర్ కళాశాల ఉన్నందున రెండింటిలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత పాఠశాలలో భోజన పథకాన్ని అమలుచేస్తున్న ఎండీఎం ఏజన్సీతోనే ఆహార పదార్థాలు తయారు చేయిస్తున్నారు. తనిఖీలను హైస్కూలులో పూర్తి చేసిన తర్వాత, జూనియర్ కళాశాలకు సంబంధించి స్టాక్ రికార్డుల పరిశీలన చేస్తేనే స్పష్టత వస్తుందని విద్యాశాఖవర్గాలు వెల్లడించాయి. శుక్రవారం సాయంత్రం వరకు తనిఖీలు కొనసాగించిన అధికారులు శనివారం కూడా కొనసాగిస్తామని, నివేదికను డీఈవోకు అందజేస్తామని ప్రకటించారు.

జీతాలివ్వకుంటే విధులు బహిష్కరిస్తాం

కైకలూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తక్షణమే వేతనాలు ఇవ్వాలని కైకలూరు పంచాయతీ కార్మికులు శుక్రవారం కైకలూరు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. 8 నెలలుగా జీతాలు లేక పారిశుధ్య కార్మికులు, వాటర్‌వర్క్స్ సిబ్బంది, ఎలక్ట్రీషియన్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. మరో రెండు రోజుల్లో జీతాలు ఇవ్వకుంటే విధులను బహిష్కరిస్తామన్నారు.

వచ్చే ఏడాదికి ఉపాధి పనుల గుర్తింపు

చాట్రాయి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నంపేట సచివాలయంలో శుక్రవారం ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. భూగర్భ జలాలు వృద్ధి చేయాలనే లక్ష్యంతో లేబర్ బడ్జెట్‌లో 65 శాతం ఫారం పాండ్లు, చెక్‌డ్యాంలు, సోక్ పిట్లు ప్రతిపాదించాలని ప్రభుత్వం నిర్దేశించిందని టీసీ ప్రవీణ్ వివరించారు. వచ్చే ఏడాది ఉపాధి పనులను గుర్తించి నమోదు చేశారు. సచివాలయ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

మానవ తప్పిదాలతోనే రహదారి ముంపు : కామినేని



సీతనపల్లిలో ముంపునకు గురైన ఆర్అండ్‌బీ రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కామినేని

కైకలూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): చెరువుల తవ్వకాల్లో మానవ తప్పిదాల వల్లే ముంపు సమస్య తలెత్తుతోందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కైకలూరు మండలం వరహాపట్నం, సీతనపల్లి, దొడ్డిపట్ల, రామవరం గ్రామాల్లో ముంపునకు గురైన ఆర్అండ్‌బీ రహదారిని పరిశీలించి మాట్లాడుతూ ఆక్వా రైతులు చెరువులు తవ్వకాల్లో డ్రెయిన్ల ఆక్రమణతో నీటిపారుదల లేక ముంపు సమస్య తలెత్తిందన్నారు. రైతులు చెరువుల్లోని నీరు బయటకు తోడాలంటే బోదెలు సక్రమంగా నడిచేలా చూసుకోవాలని లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో సీతనపల్లి, వరహాపట్నం గ్రామాల్లోని ఆర్అండ్‌బీ రహదారి మాత్రమే ముంపునకు గురైందన్నారు. రాత్రి సమయాల్లో రహదారి పైకి చెరువుల్లోని నీటిని తోడే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆదేశించారు. రహదారి ముంపునకు గురై వాహనాల రాకపోకలతో ధ్వంసమవుతోందని ప్రతి ఏటా రోడ్లు నిర్మించాలంటే ఏ ప్రభుత్వం వల్లా కాదన్నారు. రైతులు బోదెల్లో తూములు ఏర్పాటు చేసుకోవాలంటే డ్రెయినేజీ నిబంధనల ప్రకారం నీటి పారుదల కంటే 3 అంగుళాల ఎక్కువ గల తూరలను ఏర్పాటు చేసుకోవాలని అందుకు అవసరమైతే అధికారులతో మాట్లాడి ఆ బోదెకు అనుగుణంగా తూరల నిర్మాణా లను చేయాలన్నారు. మేజర్ డ్రెయిన్ల తవ్వకాలు పూర్తిచేశామని అక్కడకక్కడ మైనర్ డ్రెయిన్ల తవ్వకాలు చేయవలసియుందని వాటిని కూడా త్వరగా పూర్తిచేస్తామన్నారు. అనంతరం అన్నవ డ్రెయిన్ తవ్వకం పనులను పరిశీలించారు. ఎంపీపీ అడవి కృష్ణ, డీసీ చైర్మన్ పొత్తూరి వాసురాజు, టీడీపీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథరాజు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు, సాగునీటి సంఘాల అధ్యక్షులు వేటుకూరి పెద్దిరాజు, గంగుల ఏసురాజు, వరహాపట్నం సర్పంచ్ నాగమణి, కూటమి నేతలు బీకేఎం నాని, బోయిన శ్రీనివాసరావు, బోడావుల ఎలిషా, దొడ్డిపట్ల సర్పంచ్ బలరామరాజు, తహసీల్దార్ వి. రామకృష్ణారావు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

కలిదిండి: లాల్వ డ్రెయిన్‌పై డైవర్షన్ రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే కామినేని శుక్రవారం ప్రారంభించారు. వాహనాలు రాకపోకలు సాగించేలా డైవర్షన్ రహదారిని నిర్మించాలని అధికారులను ఆదేశించారు. టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, కలిదిండి, కోరుకొల్లు డీసీ చైర్మన్లు ముద్దం భోగేశ్వరరావు, పేటేటి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ నున్న రమాదేవి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీంద్ర, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

ఇందిరకు ఘన నివాళి

నూజివీడు టౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నూజివీడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పీసీసీ మాజీ కార్యదర్శి బి.డి రవికుమార్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పరిమిసాగర్‌కుమార్, కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, నూజివీడు పట్టణ, మండల, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాధ్యక్షులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నూజివీడు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నూజివీడు పెద్దగాంధీ బొమ్మ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేఖ విధానా వీడాలన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలకు ప్రభుత్వరంగ సంస్థల వాటాల విక్రయానికి వ్యతిరేఖంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కలిసి నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, నాయకులు వేణుగోపాలరావు, ఎం.రాంబాబు, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి

ముదినేపల్లి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): తుపాను వల్ల ఏర్పడిన ముంపు నుంచి సార్వా వరి పంటను రక్షించుకునేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఎస్.ఫణికుమార్ తెలిపారు. మండలంలో వర్షాలకు ముంపునకు గురైన వరి పొలాలను ఆయన మండవల్లి ఏడీఏ వెంకటమణి, ఏవో వేణుమాధవ్, ఇతర వ్యవసాయ శాఖ సిబ్బందితో కలసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫణికుమార్ రైతులతో మాట్లాడుతూ ముందుగా పొలాల నుంచి ముంపు నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి దుబ్బు కుళ్లిపోకుండా చూడాలని, పైరుపై వాలిడామైసిన్ ద్రావణాన్ని పిచికారి చేయాలని, పొట్ట కుళ్లు తెగుళ్లు వ్యాపించకుండా బావిస్టాన్ లేక హెక్సాకొనజోల్ ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. ఆకుముడత తెగులు నివారణకు కోరాజన్ ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ సహాయకులు జి.పద్మ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ముసునూరు: మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని నూజివీడు వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.సుబ్బారావు అన్నారు. నల్ల చెరువు కళంగి ఉధృతంగా పారుతుండటంతో ట్రాక్టర్‌పై ఏవో చాముండేశ్వరితో కలసి ఆయన బైళ్ళు అయకట్టులోని వరి పంటలను పరిశీలించారు. ఒరిగిన వరి పంట పరిశీలించి, నష్టం అంచనా వేసి, రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

వైద్య విద్య పేదలకు అందదు : మేకా

చాట్రాయి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వల్ల వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుతుందని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. శుక్రవారం చాట్రాయి, బూరుగుగూడెంలలో జరిగిన వైసీపీ కోటి సంతకాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, లంకా నిర్మల, చెలికాని బాబ్జీ, పరసా చెన్నారావు, కారంగుల వాసు, లోకేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పెద్దింటి అమ్మవారి మాలధారణ దీక్షలు

కైకలూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి మాలధారణ దీక్షలు శనివారం నుంచి ప్రారంభకానున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. నవంబరు 1 నుంచి డిసెంబరు 15వ తేదీ వరకు అమ్మవారి మాలధారణ దీక్షలను చేపడుతున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 5 గంటలకు మాలాధారణ ప్రారంభమవుతుందని ఆసక్తి కల్గిన భక్తులు తరలిరావాలన్నారు.

పాముకాటుతో మహిళ మృతి



విజయ (ఫైల్)

కలిదిండి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వెంకటాపురం గ్రామానికి చెందిన సిద్దబత్తుల విజయ (33) గురువారం తమ ఇంటి వద్ద ఉన్న బడ్డీ కొట్టును తెరిచి లోపలకు వెళ్లగా, ఫ్రిజ్ పక్కన దాగి ఉన్న తాచు ఆమె కాలుపై కాటు వేసింది. కుటుంబ సభ్యులు ఆమెను కలిదిండి పీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్ రఘుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

ముదినేపల్లి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెల గొలుసును దుండగులు తెంచుకుని పారిపోయిన ఘటన శుక్రవారం రాత్రి వడాలిలో జరిగింది. గ్రామానికి చెందిన నక్కా సత్యవతి (65) కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఆగంతుకులు ఆమె మెడలోని బంగారు గొలుసును తెంచేందుకు యత్నించగా ఆమె సూత్రాలను గట్టిగా పట్టుకోవడంతో సుమారు రెండున్నర కాసుల బంగారు గొలుసును తెంచుకుని దుండగులు పరారయ్యారు. బాధితురాలు ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కైకలూరు రూరల్ సీఐ రవి కుమార్, ముదినేపల్లి ఎస్ఐ వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పెయ్యేరు సమీపంలో కూడా బైక్‌పై వెళుతున్న ఓ మహిళ మెడ నుంచి గొలుసు చోరీకి దుండగులు ప్రయత్నించినట్లు సమాచారం.

తుఫాన్ బాధితులకు పలువురి చేయూత



లోపూడిలో బాధితుడికి నగదు అందజేత

ముసునూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ బాధితులకు టీడీపీ నాయకులు అండగా నిలుస్తున్నారు. లోపూడిలో ఇల్లు కూలి నిరాశ్రయులైన వేల్పుల బ్రహ్మయ్య కుటుంబానికి గ్రామ టీడీపీ అధ్యక్షుడు చలమాల వెంకటేశ్వరరావు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షులు గద్దె రఘుబాబుతో కలిసి పరామర్శించి, రూ. 10 వేలు ఆర్థిక సాయంతోపాటు నిత్యావసర సరుకుల అందజేశారు. అలాగే డ్రైనేజీ పూడికతీత సమస్య, వరి పంట నష్టాలు తదితర ప్రజల సమస్యలపై అధికారులతో నాయకులు మాట్లాడా రు. సొసైటీ డైరెక్టర్ వేంపాటి శ్రీనివాసరావు, నాయకులు ఎల్. కాంతారావు, డోలా రాంబాబు, పంజుగల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: పడమటిపాలెం బంకు కాలనీలో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ వరద బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, కిలో పంచదార, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ శ్యామల, కూటమి నాయకులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కైకలూరు: పునరావాసా కేంద్రాల్లో ఉన్న నిర్వాసిత కుటుంబాలకు టీడీపీ నాయకులు నిత్యావసర సరుకులను అంద జేశారు. శుక్రవారం వేమవరప్పాడులో టీడీపీ నాయకుడు బోయిన గోవర్ధన ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, కుటుంబానికి 25కేజీల బియ్యం అందజేశారు. నీటి సంఘం అధ్యక్షు డు బోడావుల వసంతరావు, కూటమి నేతలు, వీఆర్వో రంగనాయకమ్మ పాల్గొన్నారు.

ముదినేపల్లి: మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కైకలూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారాలు అందజేశారు.

● అస్వస్థతతో మృతి చెందిన ముదినేపల్లి అంబేడ్కర్ కాలనీకి చెందిన దివ్యాం గురాలు గోన మాధవి కుటుంబానికి టీడీపీ నాయకుడు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. టీడీపీ నాయకులు భూపతి రవీంద్ర, పాగోలు విజయ్, మధిరి పార్థసారధి, బుంగా జోజి తదితరులు పాల్గొన్నారు.